HOTEL AMBASSADOR,
[2nd line, Arundelpet], GUNTUR-2
Catering, Boarding and Lodging
★
హోటల్ ఎంబాసడర్.
[అరండలుపేట, 2వ లైను], గుంటూరు-2
కాఫీ భోజన విశ్రాంతి భవనము

Regd No M 1118

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

సంపుటం 49 సంచిక 11

గురువారం 12-4-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు



మైసూరు మంత్రివర్గ విస్తరణ వ్యవహారం ప్రస్తుతానికి వాయిదా

సమైక్యతకోసం అవసరమని తోస్తే ఉత్తరోత్తరా చూచుకో వచ్చని శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

పార్టీనాయకుడిదే తుది నిర్ణయమని ఒప్పుకోలు: అధిష్ఠానవర్గం గ్రూపుల్ని గుర్తించదని హామీ

"ఓడిపోయిన నిజలింగప్ప తిరిగి పోటీచేయడంలో తప్పులేదు"

బెంగుళూరు, ఏప్రిల్ 11.

"ప్రస్తుతానికి మైసూరు మంత్రివర్గం విస్తరణ అంటూ ఉండదనీ, మంత్రివర్గము తగినంతమందితో బాగా వుందని" కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు యిక్కడ ప్రకటించారు.

మంత్రివర్గ విస్తరణ గూర్చి స్థానిక నాయకులతో చర్చించే నిమిత్తము శ్రీ రెడ్డి నిన్న వచ్చారు "ఉత్తరోత్తరా పార్టీలో ఐకమత్య సాధన నిమిత్తము మంత్రివర్గ విస్తరణ అవసరం ఏర్పడితే అప్పుడు ఆ సంగతిని ఆలోచించుకోవచ్చునని" శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ప్రస్తుతానికి ఇప్పటి మంత్రివర్గము పరిపాలనను సక్రమంగా కొనసాగించుటకు తగినంతమాత్రముగావుంది. వ్యవహారము ఎట్లా నడుస్తుందో చూద్దాం అని శాసనసభా కాంగ్రెసు పక్షములోని విభిన్న వర్గాలవారితోను చర్చించిన మీదట ఆయన పత్రికా ప్రతినిధులతో అన్నారు.

వాతావరణం సుముఖముగా వుంది. దానిని అల్లరిలెట్టితే రాష్ట్రములోభివృద్ధి బ్రహ్మాండముగా వుంటుంది" అని చెప్పారు.

కొంతమంది వ్యక్తులను మంత్రి వర్గములోకి తీసుకోవలసిందిగా అధిష్ఠాన వర్గము ముఖ్యమంత్రి శ్రీ ఎస్ ఆర్ కాంతికి సలహాఇచ్చిందా అని అడుగగా మంత్రివర్గములోకి మంచివారిని తీసుకోవాలనేదే వారి అభిమతమని" శ్రీ సంజీవరెడ్డి చెప్పారు పుండకలనిన వారు కొందరిని మంత్రివర్గములోకి తీసుకోవంతి మాత్రమున అధిష్ఠానవర్గము ముఖాలను హర్షించినట్లు భావించకూడదు ముఖ్య ప్రాతిపదికను ఎవరినీ గుర్తించడమను జరుగదు కారణం అరడజనుమంది కలిసి రెపు తిమ్మగూపుకు ప్రాతినిధ్యమను అడుగవచ్చును అధిష్ఠాన వర్గము ప్రతిధనుతప్ప మరొకదానిని గుర్తించలేదు" అని కాంగ్రెసు అధ్యక్షుడు చెప్పారు.

ఎవరిని మంత్రులుగా తీసుకోవాలనే స్వేచ్ఛ పార్టీ నాయకునికి వుండటం నుంచిదికాదా అనగా "మీరు పూర్తిగా రైట. పరిపాలనను నిర్వహించవలసిన నాయకునికి తుదినిర్ణయం చేసే అధికారము వుండాలి ఈ సూత్రము సర్వత్రా ఆమోదించబడింది." అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

"ఇప్పటి మంత్రివర్గము బాగాపేవుంది ఎల్లా పని చేస్తుందో చూద్దాం" అని రాష్ట్రంలోని పరిస్థితులు అడిగి పరిశీలించిన మీదట చెప్పారు.

మరో ప్రశ్నకు సమాధానము ఇస్తూ శ్రీ నిజలింగప్ప నాయకుడుగా ఎన్నికైతే పార్టీ దానంతట అదే కుదటపడుతుందని కొంతమంది అభిప్రాయం పలికినప్పటికీ ఆ విషయమై తానేమీ చెప్పలేమనీ కాంగ్రెసు అధ్యక్షులు అన్నారు.

శ్రీ నిజలింగప్ప ఉప ఎన్నికలో పోటీ చేయుటకు వీలుగా రాజీనామా ఇవ్వడానికి అనుమతి కోరుతూ శాసనసభ్యులెవరినుండైనా లేఖ అందిందా అనగా అందలేదనీ అయితే కొంతమందినుండి టెలిగ్రాములు మాత్రము అందాయనీ అధిష్ఠానవర్గము ముందు నిర్దుష్టమైన ప్రతిపాదన ఏమీరాలేదని చెప్పారు.

బారీఫుంటే ఎవరు పోటీచేయ వలసిందీ ప్రతిధనుబట్టి నిర్ణయిస్తామని సార్వత్రిక ఎన్నికలలో ఓడిపోయిన వారు ఉపఎన్నికల్లో పోటీచేయ కూడదనే నిషేధములేదు ఓడిపోయినవారు పోటీచేయుటకు అనుమతించిన సందర్భాలుకూడా వున్నాయి శ్రీ కైలాస నాథకట్జూ ప్రస్తుతము ఉపఎన్నికలో పోటీచేస్తున్నారు అయితే అధిష్ఠానవర్గము ఓడిపోయిన వారికి కవున్సిలు పోటీచేయుటకు అనుమతి ఇవ్వడము లేదు" అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు

కేంద్రమంత్రులు శ్రీ మొరార్జీ, సుబ్రహ్మణ్యం ప్రభృతులచేత పదవీప్రమాణం చేయిస్తున్న రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్

అదేవిటయ్యా - ఆ దేం బొమ్మ - ఒక కన్నే పేశాడు-అల్లాబొమ్మలు చూడు - చక్కా రెండు కళ్ళూ పేశాడూ

భారతదేశానికి యుగోస్లావ్ ట్రాక్టర్లు

రిజెకా రేవునుంచి ఓడ ప్రయాణం

బెల్‌గ్రేడ్, ఏప్రిల్ 9 180 ట్రాక్టర్లు 250 సరకాగళ్ళు భారతదేశానికి పంపడానికి నేడు యుగోస్లావ్ ఎమ్ ఎస్ ఓడలో ఎక్కించారని యుగోస్లావ్ వార్తాసంస్థ 'టాంజగ్' తెలియజేసింది.

ఈ యంత్రాల మొత్తం విలువ 90 మిలియన్ల దీనారాలు రిజేకా రేవు నుంచి భారతదేశానికి ఇంతి పెద్దపరిమాణంలో యంత్రాలు పంపడం ఇదే మొదటి సారి. రాకోరికా మోటారు ట్రాక్టర్ తయార్కున్నవారు వీటిని పంపారు.

బీహార్-నేపాల్ సరిహద్దువద్ద గట్టి పోలీస్ బందోబస్తు

పాట్నా, ఏప్రిల్ 11 బీహార్-నేపాల్ సరిహద్దువద్ద పాయుధులైన వారెవరూ అటూ యిటూ రాకపోకలు జరిగించే వీల్లేకుండా పోలీసులు మరింత కట్టుదిట్టంగా జాగ్రత్తచర్యలు తీసుకున్నట్లు నమ్మకంగా తెలుస్తున్నది.

నేపాలీ కాంగ్రెస్ కార్యకర్తలను కాపుకాస్తూ సాయుధ నేపాలీ పోలీసులు మార్చి ఆఖరువారంలో భారతభూభాగంలోకి చొచ్చుకొని వచ్చారని చాంపారన్, దర్భాంగ జిల్లాలలోని కొన్ని గ్రామాలవారు ఆరోపించటంపై యీ చర్య తీసుకోవటం జరిగింది సాయుధ నేపాల్ పోలీసుల కొందరు చేయి చేసుకున్నట్లు చెపుతున్న యిద్దరు తియోధా గ్రామీణులను కూర్చి పశుధనిని ఆస్పత్రిలో చేర్చటం జరిగింది. ఆ ఇరువురు బాగా గాయపడ్డారు.

బీహార్ సరిహద్దునుంచి సుమారు గాండు ఫర్లాంగు దూరంలోఉన్న వైజ్యనాథ్‌పూర్ గ్రామంలోని నేపాలీ కాంగ్రెస్ తిరిగిమాడ నేపాలీ పోలీసులు దాడిచేసి, దానికి నిప్పంటించి, అయిదుగురు నేపాలీ కాంగ్రెస్ కార్యకర్తలను నేపాల్ భూభాగంలోని లాంపురా సరిహద్దు చౌకీకి బలవంతంగా తీసుకొని పోయినట్లు లేజ్ బహదూర్ అమాత్యఅనే నేపాలీ కాంగ్రెస్ నాయకుడు గత మూడు రాత్రులలో మాట్లాడుతూ తెలియజేశారు

ఈ ఆరోపణలను గురించి పోలీసులు యింకా దర్యాప్తు జరుపుతున్నట్లు తెలుస్తున్నది

కృష్ణాగోదావరి జలాల సమస్య

వివిధ రాష్ట్రాల సమావేశం కేంద్రమే ఏర్పాటు చేయాలి

తగాదా తేల్చుకోవడం మంచిదని సంజీవరెడ్డి

బెంగుళూరు, ఏప్రిల్ 11:

కృష్ణాగోదావరి నదీజల వివాదము పరిష్కారమునకుగాను కేంద్రము అందుకు సంబంధించిన రాష్ట్రాలహాటాకు ప్రతినిధుల సమావేశమును ఏర్పాటుచేయాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడు ఇక్కడ చెప్పారు.

ఈ సమస్యను మధ్యవర్తిత్వానికి పిలవకపోతే ప్రశ్న లేదని పత్రికాప్రతినిధులతో ఆయన అన్నారు

"మనకు కేంద్రములో పెద్దవాళ్ళు వున్నారు వాళ్ళ సలహా మనందరికీ శిరోధార్యము అయితే అంతిమరకుఆంధ్రలో గాని, మైసూరు, మహారాష్ట్రంలోగాని మరొకక్కడగాని ప్రజలకి చెరిన ప్రాజెక్టులు నిలిచిపోకూడదు దేశాభ్యుదయాన్ని అటకాయించుటకు ఎవరూ యత్నించకూడదు అందరం భారతీయులమనే భావముతో ప్రాజెక్టుల సత్వర నిర్మాణానికి ప్రయత్నిద్దాం తోడ్పడాలి" అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు

1951 కప్పందము అమలు జరగాలని కోరటంలేదా అనగా "కప్పందము వుంది అయితే కొన్నిరాష్ట్రాలు కప్పందమే లేదంటున్నాయి. ఈ సమస్య ఇప్పుడు కొత్తగా పరిష్కారం కావాలని వారి ఉద్దేశ్యము ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా వున్నందున వివాదానికి సంబంధించిన రాష్ట్రాల సమావేశాన్ని నేనే ఏర్పాటుచేయదలచలేదు సమావేశాన్ని కేంద్రమే ఏర్పాటుచేయాలి" అన్నారు. "కొన్ని ప్రాజెక్టులు నిర్మాణములో వున్నాయి, కోట్లకొలది రూపాయలు ఖర్చుఅయింది అటువంటి ప్రాజెక్టులను నిలిపివేయకూడదు. ప్రణాళికలో చేరిన ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ అడ్డము తగులుతుందని అనుకోను ఇతరులకు లేకుండా నీరు అంతా తమకే వుండాలని ఎవరూ అనరు. ప్రాజెక్టులు నిలచిపోతే జాతీయ సంపద దుబారా అవుతుంది" అని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

ఈజిప్టుసిరియాలమధ్య సమైక్యతకు లెబనీస్ నాయకులద్వారా కృషి

ఇరాక్‌తో కలవాలన్న మితవాదుల దోరణివల్ల సిరియన్ సోషలిస్టుల వైఖరిలో మార్పు

జనవాక్యంద్వారా ఈ సమస్య తేల్చుకోవాలని ప్రభుత్వాలోచన: అలెప్పోలో మళ్లీ అల్లర్లు

బైరూట్, ఏప్రిల్ 11:

డమాస్కస్, కైరోల మధ్య మధ్యవర్తుల ద్వారా అతి ముఖ్యమైన రాయబారాలు జరుగుతున్నట్లు నిన్న నిక్కడ అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది.

నాసర్ అభిమానులకు, సిరియన్ సోషలిస్టులకు మధ్య సమాధాన సాధనవిషయమై చర్చించేందుకు లెబనాన్‌లోని ప్రముఖ బాత్ (సోషలిస్టు) నాయకుడు శ్రీ గిబ్రాన్ మజ్దవీ కైరోకు విమానంలో బయలుదేరి వెళ్లారు.

1958 లో బాత్ పక్షీయులే సిరియా ఈజిప్టులను విలీనం చేసినప్పటికీ కైరో విధానాలపై మోజా పోయేసరికి సంయుక్త అరబ్ రిపబ్లిక్ తిరిగి చీలిపోయింది.

సిరియాలో అస్థిరత్వం తలయెత్తి, మితవాద నాయకులు ఇరాక్‌తో చేర ప్రయత్నించేసరికి సోషలిస్టు నాయకులు తమ పరిస్థితిని పునః పరిశీలించుకొని కైరోతో తిరిగి సమాధానపడ యత్నించేందుకు నిర్ణయించారు.

సైన్యం దయా దాక్షిణ్యాలలో వుంటే (సిరియా) పౌర ప్రభుత్వంలో చేరేందుకు చాలామంది ముఖ్య రాజకీయ నాయకులు నిరాకరించారు.

సైన్యాధికారులలో జారిలోనే జారికి ఇగవులు వున్నందున అందరికీ అంగీకారయోగ్యమైన పౌనిక ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యలేకపోయారు.

సిరియా సరిహద్దులను ఇంతకాలం మూసివుంచడంబట్టి డమాస్కస్‌లో పరిస్థితి ఎంతో అస్థిరంగా వున్నదో ఊహించవచ్చు

అలెప్పోలో తిరిగి అల్లర్లు

డమాస్కస్‌లోని పౌనికాధికారులకు, జాసర్ అభిమానులైన సైనికాధికారులకు మధ్య ఇటీవల హామ్స్‌లో జరిగిన ఒప్పందం అమలులో విలంబనకు నిరసనగా అలెప్పోలో తిరిగి సాయుధ సంఘర్షణలు జరుగుతున్నట్లు బైరూట్‌కు వార్తలు పరంపరగా చేరుతున్నవి.

కొత్త సిరియా ప్రభుత్వం స్వయంగా ఏర్పడినప్పటికీ జాసర్ అర్థికవిధానాలను సిరియా అనుసరించకతప్పగు పెట్రోలు తిరుగుబాటు నిమ్మట వాటిని నిరసించివున్నారు. ఈ జిక్కట్లో తిరిగి సిరియా ఫెడరేషన్ కావాలనే ప్రజలవాదం పున్నప్పటికీ అందుకు కల్ల అధిగమించలేని సమస్యలు అనేకం ఉత్పన్నం కాగలవని అనుకొంటున్నారు.

సెప్టెంబరు తిరుగుబాటు అనంతరం బర్తరఫ్ చెయ్యబడిన జాసర్ అభిమాను లైన అధికారులు తిరిగి బలవంతంగా తమ పదవులలో చేరారు. ఈజిప్టుతో సంబంధాలు వుంచుకోరాదని వాదించే అధికారులు ఇందుకు చిరాకుపడుతున్నారు.

సెప్టెంబరు తిరుగుబాటుదారులపై తిరుగుబాటు జరిగి 14 రోజులైనా ఏ ఒక్కవర్గమూ దేంపైకాని, పైన్యంపైకాని పెత్తనం కనిపించకపోయిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు

రెండుమూడు రోజుల్లో కొత్తప్రభుత్వం ఏర్పాటు

లండన్, ఏప్రిల్ 11 సిరియా పర్యటనలోని మేజర్ జనరల్ అబ్దుల్ కరీం జఫ్రాహ్దీన్ నిన్న డమాస్కస్‌లో పత్రికాప్రతినిధులతో ముచ్చటిస్తూ మరి రెండుమూడు రోజులలో సిరియాలో కొత్తప్రభుత్వం ఏర్పాటు చెయ్యబడుతుందని చెప్పినట్లు డమాస్కస్ రేడియో ప్రకటించింది

అందరూ ప్రజలు లే వుండకల ప్రభుత్వం ఏర్పడబోతున్నట్లు అంతకు ముందు చేరిన వార్తలు తెల్పుతున్నవి. సిరియా సరిహద్దులను త్వరలోనే తిరిగి తెరవకున్నట్లుకూడా సమాచారం అందింది

రిఫరెండం సమస్య

సంయుక్త అరబ్ రిపబ్లిక్‌తో తిరిగి విలీనంకావడంపైజనబాహుళ్యం నిరసించడం గురించి కొత్త ప్రభుత్వం త్వరలోనే ఆలోచిస్తుందని నేజాని కరీం అన్నారు

జనరల్ జఫ్రాహ్దీన్ విలేఖరులతో జరిపిన గోష్ఠిలో "మాకు నమ్మకం వుండగా, దేశానికి సేవచెయ్యగలవారికి కొత్త ప్రభుత్వంలో స్థానం వుండగలదు" అని అన్నారు.

ప్రస్తుతం నిర్బంధంలోవున్న రాజకీయవేత్తలు 20 కి మించి లేరని, వారిలో దండనార్హులు విచారింప బడుతున్నారని చెప్పారు.

ఈ 25 నుంచీ విజయవాడకు మరో 20 వేలగాలన్లనీరు సప్లై

కృష్ణలంకలో నాలుగు బావుల త్రవ్వకం ఆరోజు పూర్తిఅవుతుందని మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) విజయవాడ, ఏప్రిల్ 11:

ఈ నెల 25 వ తేదీకి కృష్ణలంకలో మరో నాలుగు బావుల త్రవ్వకము పూర్తికాగలదని అందువలన నాటినుండి విజయవాడకు రోజుకు 20 వేల గాలనులనీరు అదనముగా సరఫరా కాగలదని పురపాలక సంఘ వ్యవహారాల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నేడు ఇక్కడ పత్రికాప్రతినిధులకు తెలిపారు

తాను ఇక్కడికివచ్చేముందు తమనీటి సరఫరా విషయమై ప్రధాన ఇంజనీరుతో మాట్లాడినట్లుకూడా తెలియజేశారు

మంత్రి ఇక్కడ పురపాలకసంఘం ప్రత్యేకోద్యోగి శ్రీ అజిత్ సింగ్‌ను సంప్రదించారు

పట్టణములోనీటి పారుదల పథకము విషయమై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ కార్యక్రమము త్వరితగతిని పూర్తిచేయుటకు ప్రభుత్వము పూనుకున్నదనీ, వివిధ పట్టణాల్లో ఈ కార్యక్రమాలు చురుకుగా సాగేందుకు వీలుగా ప్రజారోగ్య శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయమును గుంటూరుకు తిరలించడము జరిగిందని చెప్పారు.

పంచాయతీరాజ్య అవతరణతో గ్రామీణులు పొందుతున్న సౌకర్యాలు పట్టణవాసులకుకూడా లభ్యమయ్యేట్టు చూడటమే పురపాలక సంఘాలకు సంబంధించిన సమగ్రబిల్లు ఉద్దేశ్యమని మరో ప్రశ్నకు జవాబు ఇచ్చారు. అయితే ఈ బిల్లులో చేర్చే విషయాలు ఇంకా పరిశీలనలో నే వున్నాయి అన్నారు

విజయవాడ మునిసిపలు ఎన్నికలను గురించి అడుగగా సెప్టెంబరు 15 లోగా జరుగుతాయని శాసనసభలో చెప్పిన దానికిమించి ఏమీచెప్పదలేదన్నారు.

పురపాలక సంఘాలకు పెట్టుబడి సంస్థ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 11

పురపాలక సంఘాలు కలపట్టణాల అభివృద్ధి నిమిత్తం 15 కోట్ల పెట్టుబడితో ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

కాంగ్రెస్ అధ్యక్ష పదవి

వదులుకోవాలని సంజీవరెడ్డి ఆదుర్దా

బెంగుళూరు, ఏప్రిల్ 11. కాంగ్రెస్ అధ్యక్షుపదవి విరమించాలని చూస్తున్నానని, అటు అధ్యక్షుపదవి, ఇటు ముఖ్యమంత్రి పదవి రెండూ నిర్వహించడం కష్టమని శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికావిలేఖరులతో చెప్పారు.

కార్యవర్గం సమావేశమై ఈ విషయం చర్చిస్తుందని, ఇటీవలి సార్వత్రిక ఎన్నికల పర్యటనసందర్భంగా ఏర్పడిన పరిస్థితికూడా దీనికి తోడ్పడుతుందని అయన అన్నారు.

కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు పరాజయాలను దర్యాప్తు చేయడానికి ఒక ఉపసంఘాన్ని కార్యవర్గం ఇప్పుడే నియమించేది లేదనీ తాను చెప్పలేనన్నారు.

బీహార్లో చిన్నజీత గాండ్రకు సహాయం

శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

పాట్నా, ఏప్రిల్ 10 తక్కువ జీతము ఉద్యోగులకు ఏప్రిల్ 1 వ తేదీ నుండి తాత్కాలిక సహాయం ఇవ్వాలని తమ ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్రశాసనసభలో ముఖ్యమంత్రి పండిట్ బినోదానంద్ ఝా నేడు చెప్పారు

ఈ పథకమునను సరించి రు 250 లకు తక్కువ జీతము లభించే ఉద్యోగులకు నెలకు రు 5 ల చొప్పున, స్థానిక సంస్థల ఉద్యోగులకు రు 2.50 లు గ్రామపోలీసులకు ఒక రూపాయి చొప్పున లభిస్తుంది

ఇందువలన పోలీసా ప్రభుత్వానికి 1 కోటి 26 లక్షలు ఖర్చు అవుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

మావ్, కృశ్చేలమధ్య తిరిగి సామరస్యం కలలోనిమాట

బ్రిటిష్‌రాయబారి అర్మ్స్‌బైగోర్ అభిప్రాయం

చికాగో, ఏప్రిల్ 11.

సోవియెట్ రష్యాకు, చైనాకు, వ్యక్తిగతంగా శ్రీ కృశ్చేవ్‌కు, శ్రీ మావ్ సేటుంగ్‌కూ సిద్ధాంతాలపై ఏర్పడిన విభేదాలు తొలగిపోలేనంతటి తీవ్రమైనవిగా తోస్తున్నదని బ్రిటిష్ రాయబారి సర్ డేవిడ్ అర్మ్స్‌బైగోర్ గతరాత్రి యిక్కడ ఒక సభలో పేర్కొన్నారు.

రాజకీయ విజ్ఞత తమకే వున్నదని కమ్యూనిస్టు నాయకులు చెప్పుకొన్న గొప్పలు వారిలో ఒకరిపట్ల మరొకరు మొత్తం ప్రపంచానికేసేన తప్పిదాలు బైటపడడంతో పటాపంచలై పోయిన విషయాన్ని గ్రహించి విభేదాలు విస్మరించి ఏకమైనవి"

కేంద్ర లలితకళా అకాడమీ

హైదరాబాదులో కార్యవర్గ సమావేశం

హైదరాబాదు, ఏప్రిల్ 10 కేంద్ర లలితకళా అకాడమీయొక్క కార్యవర్గ సమావేశం రాష్ట్ర కార్యదర్శుల సమావేశం ఏప్రిల్ 19 నుంచి 22 వరకు యిక్కడ జరుగుతుంది

ఆంధ్రప్రదేశ్ కళాకారుల ప్రదర్శనానికి ఏప్రిల్ 20 వ తేదీనాడు శ్రీ మెహిదీనవాజ్ జంగ్ బహదూర్ [గవర్నర్] ప్రారంభోత్సవం చేస్తారు. ఆయన కేంద్ర లలితకళా అకాడమీ అధ్యక్షులుకూడాను

ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ కళాకారుల సమావేశం ఏప్రిల్ 21 వ తేదీన ఉదయం 10 గంటలకు, ఎక్సిబిషన్ క్లబ్‌లో జరుగుతుంది.

నీరసంలోకూడా నెహ్రూ హుషారు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: గత కొద్ది రోజులుగా సుస్తీచేసిన ప్రధాని నెహ్రూ నేడు నీరసంగా కనిపించినా కులాసాగా కనిపించారు

ఇటీవలి యుద్ధానంతరం తరువాత ప్రధాన మంత్రి నేడు ప్రథమంగా తమ గృహం వదిలివచ్చి కార్యాలయానికి రాష్ట్రపతిభవనం చేరుకున్నారు అతరువాత కేంద్ర మంత్రివర్గం సమావేశానికి వడివడి వెళ్ళారు ప్రధాని, మందిరంలో ప్రవేశించగానే అయనకు ఒక పార్టీ తెచ్చి పేరారు కాని అందులో అసీసులుకాక్రి నెహ్రూ సహచరులతో కరచాలనం చేస్తూ అటూ ఇటూ తిరిగారు.

ప్రమాణ స్వీకారోత్సవానంతరం ప్రధానమంత్రి, లాంఛనంగా జరిగిన ప్రథమ కాబినెట్ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో శ్రీ నెహ్రూ చాల తక్కువస్వరంతో ప్రసంగించారనీ, అయినా హుషారుగా కనిపించారనీ తెలుస్తున్నది

వధువు కావలెను

క్రొత్తగా హిందూమతములోనికి మహమ్మదీయ మతమును స్వీకరించి, మనత్ చేసుకొనని, యింటర్ వరకు చదువుకొనిన 33 సం॥ల్ మౌలానా ముస్లిం యువకునకు 22 ఇంటిలకులోబడిన వధువుకావలెను ఉన్నతవిద్య నభ్యసించుటకు మంచిఉద్యోగం ఏర్పాటుచేయగలిగి, ఒకరులేక ఇద్దరుకుమార్తెలు మాత్రమే గలిగి, హైదరాబాద్ ప్రాంతమునకు చెందియుండవలెను వధువు E.S.L. C. అందుకు పైగా చదివి యుండవలెను పాస్‌పోర్టుఫోటో పంపవలెను దానివివుట్టిన తేది, తల్లిదండ్రుల పేరు, వధువుచేవ్రాలుతో పంపవలెను తల్లిదండ్రుల పేరుగల Birth Certificate పంపవలెను వధువునైద్యరీత్యా తరిచరీక్ష చేసుకొనేదిద్దముగా యుండవలెను రిజిస్ట్రేషన్‌ద్వారా వివాహం ఏర్పాటు చేయవలెను ఉత్తరములు రిజిష్టర్‌పోస్టు ద్వారా (With ACK-Due) 11-5-62 తేదీలోగా చేరునట్లు పంపవలెను P Govindarajulu alias, P G Saleem, Ticket Collector, Madras – Central, No 01 (one) Kamarajanagar (South) Kadaperi, Tambaram PO

ప్రకటన

పశ్చిమగోదావరిజిల్లా, కొవ్వూరు తాలూకా, మోతనగరంలోని జిల్లాపరిషత్ వారి క్వారీనుండి ఒక సంవత్సరము అనగా 1962-63 రాయి, మట్టి త్రవ్వుకొనుటకు హక్కును పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారిచేగాని, వారి అనుమతిని మరియు జిల్లా పరిషత్ ఆఫీసునుచే గాని ది. 25-4-1962 తేదీన వుదయం పది కొండుగంటలకు బహిరంగముగా వేలం చేయబడును.

వేలంపరతులు కొవ్వూరు పశ్చిమగోదావరిజిల్లాపరిషత్ ఆఫీసునుండిగాని, పదరు జిల్లాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గారివద్దనుండి గాని పొందవచ్చును.

యమ్ వి సుబ్బారావు,
కార్యదర్శి
పశ్చిమగోదావరి జిల్లాపరిషత్, ఏలూరు.

టిట్ టెండరు నోటీసు

నెం. 1501 M/2-4-62

కిందన తెలుపబడిన పనులకు సూపరింటెండింగ్ ఇంజనీర్ (పిడబ్ల్యుడి) అనంతపూర్ సర్కిల్ వారి అనంతపూర్ ఆఫీసుకు దరఖాస్తులు చేసి సీలువేయబడిన టెండర్లు తేదీ 9-5-62 సాయంకాలము 4 గంటలవరకు దాఖలు చేయ కోరబడుచున్నది.

పనియొక్క పేరు:

(1) భోజనం సమీపమున గలేరుకు అడ్డంగా కాస్వేకట్టుట
(2) సంతజూటూర్ సమీపమున —do—
(3) కంద్యాల్ సమీపమున కుందుకు అడ్డంగా —do—
(4) తోగరచేడు సమీపమున —do—
(5) రాయుపాడు—తెల్లపూరి సమీపమున కుందుకు అడ్డంగా కేస్వేకట్టుట
(6) లింగల—పల్లంపాడు సమీపమున —do—
(7) పెద్దముదియం సమీపమున —do—
(8) కుర్మూరు సమీపమున —do—

2 టెండరు వివరములు, ప్లానులు షెడ్యూల్స్ మొదలగువాటితో నిర్ణీత ఫారములకై మ్యూనేజర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (పిడబ్ల్యుడి), అనంతపూర్ సర్కిల్, అనంతపూరువారి ఆఫీసుకు దరఖాస్తుచేసి వాటి ఖరీదు క్రింద రూ. 15/- (పదిహేను రూపాయలు) మాత్రమును మరియు 0 30 వ పైసల్సుటాక్సు లేక రూ 15-30 (పదిహేను రూపాయలు మరియు ముప్పది పయసా పైసలు మాత్రము) పంపిన పెట్టు 1 టికి చెల్లించి తేదీ 1-5-62 నుండి 8-5-62 వరకు రెండు దినములనుచేరి అన్ని పనిచేయు దినములలో పొందవచ్చును. కాపుమెంట్లకై ఒకసారి చెల్లింపబడిన సొమ్మును ఏ పరిస్థితులలోను తిరిగి యివ్వబడదు

3. టెండరు కాపుమెంట్లకు జతపరచిన పూర్తి వివరములుగల టెండరు నోటీసులో తెలిపిన రీతిగ పై తెలిపిన ప్రతిఒక్కపనికి టెండరుతోపాటు రూ. 5000/- (ఐదువేల రూపాయలు) మాత్రము ఎర్నెస్టు సొమ్ము క్రింద ప్రభుత్వ ట్రెజరీలో రొఖముగా చెల్లించవలెను. కాల్ డిపాజిట్టు-రసీదులు మరియు ఎవిధమైన సేవింగ్స్ సర్టిఫికేట్లు లేక సెక్యూరిటీలు ఎర్నెస్టు సొమ్ముక్రింద అంగీకరింపబడదు.

4. ప్రతి టెండరుతోపాటు అర్హతగల ఇన్‌కంటాక్సు అధారిటీవారిచే తేదీ 10-5-61 తర్వాత ఒసగబడిన ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేటును జతపరుచుటకు తప్పనిసరియైదల వాటిని నిరాకరింపబడును.

5 టెండరుఫారము మరియు కంట్రాక్టు స్టాండర్డుస్పెస్ వర్క్ లేక ఆంధ్ర పి. డబ్ల్యు.డి కి టెండిన కి 2 ఫారములో నుండును.

అనంతపూర్ సర్కిల్,
అనంతపూర్.

సం. పి. రామకృష్ణరావు,
సూపరింటెండింగ్-ఇంజనీర్, పి. డబ్ల్యు డి,

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు నెం: 12/CN/62/7-4-1962

ఇంజనీర్-ఇన్-చీఫ్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8, వారు ఈ క్రింద వివరించిన పనులకు చేయుచేగా సీలువేసిన టెండర్లను 1962 మే 11 వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 1 గంటల వరకు దాఖలుచేయ గోరుచున్నారు.

పని పేరు	పనియొక్క సుమారు రొఖ విలువ	ఎర్నెస్టు సొమ్ము	టెండరు ఫారం ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
	రూ.	రూ.	రూ.	
1. పశ్చిమతీరమున రైలుమార్గము—మెంరపూరు మరియు బామిడి స్టేషనులమధ్యగల రైలు మార్గమున ఇంటమార్గము చేయుటకై మెంరపూరునుండి తొంగమూరువరకుగల I కరీడ్ యందు ఫార్మేషనులోనున్న మట్టి పనులు, బర్వీసు తోడ్లు పనులు చేయుటకు	11,90,000	20,000	10	12 నెలలు
2 రాజమండ్రి మరియు గోదావరిస్టేషనులమధ్యన, కొవ్వూరు మరియు బొమిడి స్టేషనులమధ్యగల రైలు మార్గమున ఇంటమార్గము చేయుటకై మెంరపూరునుండి తొంగమూరువరకుగల I కరీడ్ యందు ఫార్మేషనులోనున్న మట్టి పనులు, బర్వీసు తోడ్లు పనులు చేయుటకు (i) కీడ్ I నిడదవోలు—జాగల్లు (చేరి) మధ్య మైలు 351.68 వద్ద కెయి నేజ 0 నుండి 33400 అడుగుల వరకు ఫార్మేషన్‌లోనున్న మట్టిపనికి మరియు బర్వీసు తోడ్లు పనులకు	4,00,000	10,000	10	9 నెలలు
(ii) కీడ్ II జాగల్లు (చేరకుంటా) నుండి కొవ్వూరు (చేరియు) వరకున్ను మరియు గోదావరి (చేరియు) నుండి రాజమండ్రి (చేరియు) వరకు కెయి నేజ 33400' నుండి కెయి నేజ 49700' వరకు ఫార్మేషన్‌లోనున్న మట్టి పనికి, బర్వీసుతోడ్లు పనులకు	4,70,400	10,000	10	9 నెలలు

పైన తెలిపిన విధముగా ధరావత్తు సొమ్మును ముందుగానే చీఫ్ కాషియర్, దక్షిణ రైల్వే, హార్బర్ టెర్మినస్, మద్రాసు-3, వారికి 1962 మే 7 వ తేదీ పోను వారం మ॥ 12 గంటల లోగా గాని లేక అంతకు ముందుగా గాని చెల్లించి పొందిన రశీదును టెండరుకు తప్పక జతపర్చి పంపవలెను.

టెండర్లు 1962 మే 11 వ తేదీ శుక్రవారం సా॥ 3 గంటలకు తెరువబడును.

టెండరుతోపాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును తప్పక జత పరిచి పంపవలెను. ఇదివరకే పంపియున్నచో, ఏ పనికై పంపబడినదియు రెఫరెన్సు నెంబరుతోటి స్పష్టముగా తెలుపవలెను.

ఇతర వివరములు, టెండరు ఫారములు కావలసినవారు టెండరు ఫారం పెట్టు ఒక్కటికి రు.10/-(తిరిగి యివ్వబడదు) పంపిన చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, హార్బర్ టెర్మినస్, మద్రాసు, వారికి గాని లేదా దక్షిణ రైల్వేమీది మరే స్టేషను మాస్టరుకు గాని 1962 మే 7 వ తేదీ సోమవారం మ॥ 12 గంటల లోగా చెల్లించి, పొందిన రశీదును హోజరుపరచి, ఇంజనీర్-ఇన్-చీఫ్, దక్షిణ రైల్వే, ఎగ్మూరు, మద్రాసు-8, వారి ఆఫీసునుండి పై ఫారములను పొందవచ్చును. ఈ ఫారములు ఇతరులకు దొరకవు.

శ్రీరంగం

రామచంద్రారెడ్డి అధ్యక్షతను క్రీడామండలి నిర్మాణం

అప్పారావు, ఘోష్, గోపాల్‌లకు సభ్యత్వం

హైదరాబాదు, ఏప్రిల్ 10

ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి (స్పోర్ట్స్ కౌన్సిల్) అధ్యక్షునిగా రెవెన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నామినేట్ చెయ్యబడినారు.

మండలిలో ఇంకా క్రింది సభ్యులు కలరు.

శ్రీయుతులు ఎం. ఆర్ అప్పారావు (మద్యనిషేధశాఖమంత్రి), ఘోష్ మహమ్మద్ ఖాన్, డి ఆర్ గోపాల్, శివకుమార్ లాల్, ఎల్. ఎన్ గుప్త, భారతచంద్ ఖన్నా, జి వి. చౌధరి, నవాజ్ ఖుర్షాజంగ్

గుప్తపై సెల్వరాజ్ విజయం

బిలియార్డ్స్ ట్రోఫీ సాధన

మద్రాసు, ఏప్రిల్ 10: నేటి సాయంకాలం చెన్నపురి ఆంధ్రమహాసభలో రాజరత్న మెమోరియల్ బిలియార్డ్స్ టోర్నమెంటు ఫైనల్ లో బెంగుళూరు ఆటగాడు శ్రీ టి ఏ సెల్వరాజ్, రాష్ట్రప్రతినిధి శ్రీ టి వి సుప్రను 1581-1084 పాయింట్లతో ఓడించారు

శ్రీ సెల్వరాజ్ ఒక సందర్భంలో వరుసగా 164 పాయింట్లు శ్రీ సుప్త ఒక సమయంలో వరుసగా 98 పాయింట్లు సాధించారు.

ఆంధ్ర జూనియర్‌ల ఈత పోటీలు

హైదరాబాదు, ఏప్రిల్ 10: ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఈత ఛాంపియన్‌షిప్ పోటీలు ఈనెల మూడవవారంలో జరుగుతవి. ఎంట్రీలకు గడువు 18 వ తేదీతో పూర్తి అవుతవి

ఇతర వివరాలు క్రింది చిరునామా వద్ద లభించగలవు

శ్రీ ఎస్ ఎమ్: జీలానీ, కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ స్విమ్మింగ్ అసోసియేషన్, ఫతే మైదాన్ హైదరాబాద్

వెల్లింగ్టన్ జట్టుకు స్పాఫర్డ్ కప్

బెంగుళూరు, ఏప్రిల్ 10 నేడిక్కడ ఫ్లాఫర్డ్ కప్ ఫుట్ బాల్ టోర్నమెంటు ఫైనలులో వెల్లింగ్టన్ జట్టు ఎం. ఆర్ సి బెంగుళూరు టీము ఎలెక్ట్రికల్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ టీము 2-1 గోలు లతో విజయం సాధించింది

రక్షణలోను, ప్రతిరోగమనం లో మద్రాసు రెజిమెంటల్ సెంటర్‌వారు విశేషప్రతిభ చూపారు.

ఎథ్లెటిక్స్ ప్రమాణాల పరిగణన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 ఎమెచూర్ ఎథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా క్రింది జాతీయప్రమాణాలనుగుర్తించింది

షాట్ పుట్-13 అడుగుల 21/ అంగుళాలు - గ్రిఫిత్ సింగ్ సాధించారు 2 పూర్వపు ప్రమాణం 13 అడుగుల రెండు అంగుళాలు

5000 మీటర్ల పరుగు: 14 నిమిషాల 826 సెకండులు - తిర్లోక్ సింగ్ (పూర్వపు ప్రమాణంకంటె 4 6 సెకండులు తక్కువ)

1500 మీటర్ల పరుగు: మూడునిమిషాల 53 3 సెకండులు-హరబంధర్ మెహిందర్ సింగ్ (పూర్వపు ప్రమాణం మూడునిమిషాల 54 7 సెకండులు)

ఆంధ్రప్రదేశ్‌లో ఆయుర్వేదాభివృద్ధి

వైద్యులందరూ ఒకేమండలిగా ఏర్పడాలని మంత్రి ఆలపాటి సలహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 10: ఆంధ్రప్రదేశ్ పురపాలకశాఖమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారిని వారి నివాసములో ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి అధ్యక్షులు పండిత బి టి వి. రామానుజస్వామిగారి నాయకత్వమున, ఉపాధ్యక్షులు శ్రీ లక్ష్మణాచార్య పండిత రాధాకృష్ణ కర్మ ద్విపదీ, పండిత ప్రద్యుమ్నాచార్య, శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారిలు కలసికొని ఆంధ్రప్రదేశ్ లో ఆయుర్వేదాభివృద్ధికి భవిష్యత్తు కార్యక్రమాన్ని గురించి సమాలోచనలు చేశారు

మంత్రిగారు తమ ఆయుర్వేదాభిమానాన్ని వెలిబుచ్చి యింతకుముందు ఆయుర్వేదమునిమీద ఉన్న అభిమానాన్ని పురస్కరించుకొని తెనాలిలో సహకార పద్ధతిమీద శ్రీ భరద్వాజ ఆయుర్వేద సహకారభార్గవసీని స్థాపించినపుడు అందు శుద్ధమైన మూలికలను సేకరించి పరిశుద్ధమైన కొమధములను తయారుచేయించి ప్రజలకు అందుబాటులో ఉండునట్లు ధరలు నిర్ణయించి ప్రజలకు అందజేయుచున్నామని తమ కాలములో ఆంధ్రప్రదేశ్ లో ఆయుర్వేదమునకు మహర్దశ కల్పించుటకు తమ సంపూర్ణ సహకారము లభించగలదనీ ఆంధ్రప్రదేశ్ లో ఆయుర్వేదవైద్యులలో ఉన్న అసైక్యతను తొలగించుకొని సమైక్యతతో ఆయుర్వేద వైద్యులందరూ ఒకే మండలిగా ఏర్పడి పనిచేయుచో ఆయుర్వేదాభివృద్ధికి తోడ్పడుదునని పలికారు.

'రస్టన్-హిండ్' జలప్రవేశోత్సవం

మద్రాసు, ఏప్రిల్ 10: గ్రీవ్స్ కాటన్ కంపెనీవారు ప్రయోగాత్మకంగా, 80 హెచ్. పి. రస్టన్ ఏరోమోల్ మోర్కా డీజెల్ ఇంజన్‌ను అమర్చి తయారుచేసిన, చేపలు పట్టు పడవ నేడు మధ్యాహ్నం 3 గంటలకు "రస్టన్ హిండ్" పడవకు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ గారి సతీమణి శ్రీమతి 'లాయల్ మద్రాస్ యాచ్ క్లబ్' ఆవరణలో లాంఛనంగా జలప్రవేశోత్సవం చేశారు.

యాంత్రికా లమర్చబడిన యిలాంటి పడవలను, సముద్రం లోతుప్రాంతాలకు పోయి చేపలు పట్టుటకు పంపుటకుగాను కెప్టనులకు సహకార సంఘాలద్వారా సప్లయి చేసే ప్రతిపాదన ప్రభుత్వ ఆలోచనలో వున్నదని శ్రీ కామరాజ్ అన్నారు.

గ్రీవ్స్ కాటన్ అండ్ కంపెనీ అధికారి శ్రీ డబ్ల్యు హెచ్ టురీగర్ అధ్యక్షోపన్యాసమిస్తూ, కొచ్చిన్‌లోని సెంట్రల్ వెర్క్స్‌లాబరేటరీ రిపర్పోస్డ్ షిప్ ఆఫీసుదిచిన సహకారంతో "రస్టన్-హిండ్" నిర్మించబడినదని ఈ ప్రాంతంలో మత్స్యపరిశ్రమాభివృద్ధిలో యిది ప్రముఖపాత్ర వహించగలదని అన్నారు. ఈ పడవ స్థానిక 'కరూర్ పోటీయార్డ్'లో నిర్మించబడినదని శ్రీ కె అప్పారావు చెప్పారు శ్రీ డబ్ల్యు ఆర్ నాటు వందన సమర్పణ చేశారు.

మద్రాస్, ఏప్రిల్ 10. మైసూరు సర్, పాయిలియంలో ఏప్రిల్ 13 వ తేదీ శుక్రవారంనాడు సాయంత్రం 6 గంటలు 10 గంటలమధ్య శ్రీరామనవమి వుత్సవాలు జరుగుతాయి ఈ సందర్భమున 12 వ తేదీని ఉదయం 11-1 గంట మధ్య వేదులకు అన్నప్రదానం జరుగుతుంది 18 వ తేదీ సా 7 గంటలకు జ్యా॥ వి. కాశుకృష్ణఅయ్యర్ అధ్యక్షతను బహిరంగసభ జరుగుతుంది.

రాష్ట్రవార్తలు

చల్లాయపాళెం బడి పిల్లలకు మధ్యాహ్న భోజనము

చల్లాయపాళెం, ఏప్రిల్ 8. నెల్లూరుజిల్లా బుచ్చిబాబు సమితి ప్రాంతంలోని చల్లాయపాళెం పరిషత్ ఎలిమెంటరీ స్కూలు బడిలో గ్రామస్థుల సహకారముతో మధ్యాహ్న భోజన కేంద్రము ప్రారంభించబడినది ప్రారంభోత్సవదినము డిప్యూటీ ఇన్స్పెక్టరు శ్రీ వి. శంకరరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కె. వి కాశుకయ్య ప్రార్థన చేసిన తరువాత ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి లక్ష్మీనర్సు, గ్రామ సేవకుడు శ్రీ జి. వి సుబ్బారావు ఉపన్యసించారు.

శ్రీ వి శంకరరెడ్డి మాట్లాడుతూ సమితి తరపున తగు ఆర్థిక సహాయము లభించజేయుటకు కృషి చేస్తామన్నారు. ఈ సమితి ప్రాంతంలో ప్రప్రథమంగా కేంద్ర పాలనకు తోడ్పడిన నిర్బంధ విద్యా పథకం సభ్యులకు, సహాయోపాధ్యాయులకు కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వర్లు, హెడ్మాస్టర్ అభినందనలు తెల్పారు

చీఫ్-విప్ శ్రీ సుబ్బరాజుకు పౌరసన్మానం

ముంగండ, ఏప్రిల్ 6: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చీఫ్ విప్ (ప్రధాన నవేతక)గా నియమితులైన శ్రీ మంతెన వెంకట సూర్య సుబ్బరాజుకు గత 4 వ తేదీన కొత్తపేట వచ్చిన సందర్భంగా పౌర సన్మానం జరిగింది శ్రీ సుబ్బరాజుకు కొత్తపేట పంచాయితీ అధ్యక్షుడు శ్రీ దెందులూరి వీరభద్రరావు, శ్రీయుతులు ముత్యాల వెంకటరావు, చింతం వెంకట్రామయ్య, చింతం రామారావు, బండారు వెంకట్రాజు ప్రభృతులు స్వాగతంచెప్పి, పూలమాలలు వేశారు ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ దెందులూరి వీరభద్రరావు అధ్యక్షత వహించారు. సన్మానానికి శ్రీ సుబ్బరాజు కృతజ్ఞతను తెలియజేశారు. (స్వ వి)

రవాణాశాఖమంత్రికి ఆర్. టి. సి. కార్మికుల సత్కారం

హైదరాబాద్, ఏప్రిల్ 8: ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణాసంస్థ కార్మికులు నిన్న హైదరాబాదు జిల్లా ఎ. పి. టి. సి. హాల్లో కార్మిక మంత్రి శ్రీ వి. వి గురుమూర్తిని సత్కరించారు సభకు కార్మిక సభ్యుడు శ్రీ యం ఎ రషీద్ అధ్యక్షత వహించారు శ్రీ యం పి జాన్ ఆర్. టి సి. లో కార్మిక పుద్యమమునుగూర్చి వివరము చేశారు

కార్మికుల ఇబ్బందుల నివారణకు ప్రభుత్వము సర్వవిధాలా కృషి చేయగలదని మంత్రి చెప్పారు కోర్కెలు కొన్ని పరిష్కారంచేసి కార్మికులు సమర్థవంతముగా పుండాలని సలహా ఇచ్చారు

శ్రీ సి. ఛార్లెస్ వందనసమర్పణ చేశారు

ట్రస్టీలకు దేవాలయం భూముల స్వాధీనం

హైకోర్టు తీర్పు

హైదరాబాద్, ఏప్రిల్ 6 దేవాలయం భూములను ట్రస్టీలకు అప్పగించుటకు కమిషనరును నియమిస్తూ తెచ్చిన ఆదేశము మతపరమైన సమితులు మాజస్ట్రేటు పదవిని పుత్తిత్వ శెల్లదంటూ గుంటూరు జిల్లా చిలుమూరులోని శ్రీరామలింగేశ్వరస్వామివారి అర్చకులు వాళ్లు నేసుకున్న పునర్విచారణ కేసును కొట్టివేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో నేడు న్యా॥ పరిపుద్దీన్ తీర్పు ఇచ్చారు.

"భూములను స్వాధీనము చేయుటకు కమిషనరును నియమించి అధికారము నిచ్చి మాజస్ట్రేటుకు వుండనీ, ధర్మాదాయాల చట్టము కింద 87 క్రింద దేవాలయం ఆస్తిని స్వాధీనము చేసే అధికారంలో తమ పుత్తిత్వలను అమలు జరుపుటకు అవసరమైన అధికారాలన్నీ ఇమిడి వుంటాయనీ తీర్పులో న్యాయమూర్తి ఉదహరించారు

అర్చకుల తరపున న్యాయవాది శ్రీ సి మల్లికార్జునరావు, ధర్మకర్తల తరపున గవర్నమెంటు ప్లీడరు శ్రీ పి రామచంద్రారెడ్డి, శ్రీ డి. వి. శాస్త్రి హాజరయ్యారు.

గిడ్డంగికి అగ్నిప్రమాదం

కొలింపాంగ్, ఏప్రిల్ 10 నేడు ఇరవిటికి సమీపంలోని ఘుంరీ పాటి గ్రామంలో ఒక గిడ్డంగి అగ్నిప్రమాదానికి లోనయ్యింది. లక్షరూపాయిల విలువైన సామాను తగులబడిపోయాయి గోడౌన్‌లో 400 మణుగుల బియ్యం, సుమారు 300 మణుగుల లేయాకు తదితర వస్తువులు వున్నాయి.

తారాతేజోవతి

[తెలుగులో వార్తలు: ఉ: 7: ము: 1-50; సా: 7: ఆంగ్లంలో వార్తలు: ఉ: 8. మ: 1-30, సా: 6: రా: 9]

శుక్రవారం, ఏప్రిల్ 13

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ శ్రీరామ స్తోత్రం 6-35 భక్తిరంజని: రామాయణ కథా కీర్తనలు 6-55 కార్యక్రమ వివరణ 7-15 గాంధీమార్గము 7 30 వేదారణ్యం వేదమూర్తి నాదస్వరం 8-15 హిం సా 8-30 హిందూస్థానీ సంగీతశిక్షణ: రాగధైరవి 8-45 ప్రసార సమాప్తి.

ము॥ 11-30 రామనవమి: ప్రత్యేక కార్యక్రమము 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండి రిలే) 1 భద్రాచలో కా సీతాకల్యాణపు హిందీ వ్యాఖ్యానము 1-30 కాపూరావ్ తోషి: ఖయాల్ 2 బి జలె 2-10 ఉ. సా. 2 20 బి జలె 2-30 వాతావరణ సూచన

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం సా. 6-15 ఉర్దూలో కార్యక్రమము 7-15 గాంధీకథ (హిందీ) 7-30 కర్ణాటక సంగీతశ్రేణి (మద్రాస్ నుండి రిలే) 9-15 ఉ. సా. 9-30 నాటిక (విజయవాడనుండి రిలే) 9-45 సుంకం సంగీత్ 10 ఆంథోనీ మాత్యూస్' వయోలిన్ 10-10 కాపూరావ్ తోషి. ఖయాల్ ఠేదార్ 10-30 బి జలె 11 ప్రసార సమాప్తి

హైదరాబాదు (బి)

(60 12 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ జలె 7-45 ప్రసార సమాప్తి.

(42.03 మీటర్లు)

8 ఎ జలె 8-45 ప్రసార సమాప్తి

ము॥ 12-30 ఎ జలె 1 శ్రీరామభక్తుడు: శ్రీరామునిపై కృతులు. నిలయవిద్వాంసులు 1-30 ఎ జలె 2 వేదారణ్యం వేదమూర్తి: నాదస్వరం 2 30 జాతా వరణ సూచన.

(60 12 మీటర్లు)

సా॥ 6 ఎ జలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ జలె 9-15 ధ్వని సిరోభర: కావ్య చిత్రాలు. నిలయ విద్వాంసులు 9-30 ఎ జలె 9-45 తిరుపతిలో అన్నమాచార్య ఉత్సవములలో జరిగిన సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు (విజయవాడనుండి రిలే) 11 ప్రసార సమాప్తి.

విజయవాడ

(857 1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 భక్తి రంజని (హైదరాబాదునుండి రిలే) 6-55 ప్రసార విశేషాలు, 7-15 గాంధీమార్గము 7-30 హైదరాబాదు జలె, 8-15 హిం, వా 8-30 ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారము 9-15 క్రికెట్ సమీక్ష, 9 30 ప్రసార సమాప్తి.

ము॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 దల్లా కృష్ణమూర్తి శాస్త్రి, 2-00 ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం, వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 సంగీత కచేరీ (మద్రాస్ నుండి రిలే) 9-15 భద్రాచల రామదాసు కీర్తనలు నిలయవిద్వాంసులు, 9-30 బొబ్బిలి వెబ్బులి నాటిక, 9-45 తిరుపతిలో అన్నమాచార్య ఉత్సవములో జరిగిన సంగీత కచేరీల నుండి కొన్ని ఘటాలు 11-00 ప్రసార సమాప్తి,

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది ప్పాడలగళి 7 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 శి. వా. 7-30 అన్నదేశీ చరణ్: శ్రీరామనవమి ప్రత్యేక కార్యక్రమము 7-55 వీరామ సంగీతం 8 సుధుంగీతం 8-15 ప్రసార సమాప్తి.

ము॥ 1 హిందూస్థానీ సంగీతం, నిస్సార్ హుసేన్ ఖాన్ 1-30 గాలమంజరి 1-40 హిం వా 1.50 గీతమంజరి 2 వ వా. 2-10 వాతావరణ సూచన

సా॥ 5-30 సుఖవీణ: నిలయవిద్వాంసుడు 5 45 గాంధీకథ: ప్రసంగం (తిమిరము) 6 ధజన్ 6-05 ప్రాం తీయ కెయిండగళి 6 15 (గ్రామస్థులకు (తిరుచ్చి నుండి రిలే) 7-15 వా 7-30 వేదారణ్యం జి వేదమూర్తి: నాదస్వరం 9 కదంబం 9-15 వాద్యగోష్ఠి 9-30 నాడక ఉలగం: డాక్టు మెంటరీ 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211 8, 49 30 మీటర్లు)

ఉ॥ 6-45 ఎ జలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ జలె 8 18 ప్రసార సమాప్తి.

(211 8, 41 83 మీటర్లు)

ము॥ 12.00 కార్మికుల కార్యక్రమం 12-30 ప్రసార సమాప్తి 1-00 మాదర్ ఇండియా స్త్రీలకు 1-40 గీతమంజరి 2-00 సుధుంగీతం 2-10 ప్రసార సమాప్తి

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 హిందూస్థానీ సంగీతం 5 50 స్థానిక ప్రకటనలు 6-05 ఎ జలె 6-15 కార్యక్రమవివరణ 6-20 ఏ సులోచన 7-15 సంగీతమాల 7-30 ఎ జలె 9-15 ఆంగ్లప్రసంగం 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

మార్కెట్ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, ఏప్రిల్ 11: శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు.

1. వన్నెబియ్యం	75/95
2 దొడ్డబియ్యం	56/57
3. అక్కిబియ్యం	58/60
4 సంబరు 19 బియ్యం	58/62
5 గొట్టిబియ్యం	55/56
6 సం 24 బియ్యం	65/67
7 ఎస్ కె బియ్యం	63/64
8 కుసుమ బియ్యం	60/61
9 కె 12 బియ్యం	61/62
10. దీపి భోగాలు బియ్యం	60 61
11 తెల్ల జొన్నలు	45/48
12 తాపి జొన్నలు	36 00
13 పప్పు జొన్నలు	
14 మక్కలు	122/123
15 కందులు	44/46
16 ఎర్ర కందులు	38/39 85
17. పెసలు	48/50 50
18. మినుములు	68 50/71 25
19. అలసలు	
20 శనగలు	42 50/44
21 ఉలవలు	26 50
22 బొబ్బెలు	34/39 12
23 నిలి	120/194
24 చింతపండు	63 50/93
25 అల్లగడ	7/10
26. గోధుమలు	58/64
27. ఎర్రగోధుమలు	53 00
28 మక్క గోధుమలు	
29 కుమిలల	50/5250
30 నువ్వులు	118/132 50
31 ఆలతి పలుకు చిన్నవి	77/82 50
32 ఆలతి పప్పు పెద్దది	100/102
33. ఆముదాలు	65/65 75
34. పల్లి గింజల	32.50/37.50
35 మామిడి	19 00
36. పెద్ద కందిపప్పు	60/62
37. చిన్న కందిపప్పు	52/54
38 పెసరపప్పు	90/93
39 శనగ పప్పు	69/70
40. పీట శనగ పప్పు	50/53
41 మినపప్పు	51/56
42 లంక పప్పు	42/43
43. ధనియాలు	64/72
44. జీలకర్ర	68/69

బంగారు మార్కెట్

హైదరాబాద్, ఏప్రిల్ 11 పమ్మరాజు రామప్పులుగారి పంచాయితీ వెంటి బంగారం వర్తకులు, సిద్ధి ఘూంబర్‌బజార్, హైదరాబాదు, ఫోన్ నంబరు 4890

1 బంగారం	122 50
2. ఆభరణ చినుకు	122.75
3 వెండి	98 00
4. వెండి (1 కిలోగ్రాం ధర)	222 00
5. వెండి (10 గ్రాముల ధర)	2.25

మద్రాసు

మద్రాసు, ఏప్రిల్ 11:

పసరాము (8 గ్రాములు)	రు. 98 50
మెట్టూరు బంగారం (10 గ్రాములు)	రు. 124 50
మూసి బంగారం (10 గ్రాములు)	రు. 122 30
వెండి దిమ్మెలు రేటు (1 కిలో గ్రాం)	రు. 224 00
వెండి చిల్లర ధర (10 గ్రాములు)	రు. 2 30

వేరుశెనగ నూనె

(100 కిలోగ్రాం)

మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా అమ్మే పెడ్లర్ 3 యస్. యు. ఏ. రేటు	రు. 186 50

100 కిలోగ్రాం

తిరువళూరు	రు. 153.00

80 కిలోగ్రాం

వేరుశనగకాయలు (మేలురకంవంట)

మదురియర్ (Bold)	75
	72

(166 5 కిలోగ్రాం)

స్పిలిట్ యం. గుబ్	రు. 41—75
అలోకే	రు. 41—00
రాజా	రు. 41—00

దక్కార

100 కి. గ్రాముల బస్తా రు.

పాలి	113-50 టు 114-00

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్క్, ఏప్రిల్ 10: న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు ఈ రోజు నుండి మార్చి నెలలో కాలమే నెలలో విడుదల అయే సరుకుకు వెంటనివ

10 ఏళ్లు కలిసికట్టుగా పనిచేస్తే ఎంతో అభివృద్ధి సాధించవచ్చు

ఉయ్యూరు సభలో శ్రీ సంజీవరెడ్డి హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ఉయ్యూరు, ఏప్రిలు 10 శాంతియుతంగా, దక్షత సమన్వితంగా సామ్యవాదపాదనకు కృషి చేస్తున్నది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని, ప్రజలంతా కలసికట్టుగా కనీసం పదేళ్లు పనిచేస్తే ఎంతో అభ్యుదయాన్ని సాధించగలమని నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన శ్రీ నీలం సంజీవరెడ్డి అన్నారు.

ఉయ్యూరు నియోజకవర్గం కాంగ్రెస్ ఎన్నికల కమిటీ అధ్యక్షుడు జరిగిన యీ సభకు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. సభకు సుమారు పది వేలమంది హాజరయ్యారు.

శ్రీ సంజీవరెడ్డి ఇలా ప్రసంగించారు. "మన మనస్సుల్లో అనేకరకాల కోర్కెలుంటాయి. అవన్నీ చేయలేము. అన్ని కోర్కెలను దేవుడే తీర్చలేడు. సామ్యవాదను నేను ఏమి చేయగలమనే దేశం, మనిషి, పుట్టినప్పుడే సమస్యలు పుడుతాయి. ఒక సమస్య తర్వాత మరో సమస్య వస్తుంది. చెరకుసర తిన్నకొద్దీ మళ్ళీ హెచ్చుతుంది. ఏదీయిచ్చుకుంటే, తన విషయమై మూడురోజుల క్రితం ఢిల్లీలో శ్రీ పాటిల్ గారికి చెప్పాను. మన కోర్కెలూ ఏదు శేంద్రం అంగీకరిస్తుందనే నా విశ్వాసం. ఎప్పటికప్పుడు ఏవో కొత్త సమస్యలు వస్తాయి ఏ సమస్యా లేక పోతే పుట్టించుకుంటాం-పాలిటిక్స్ లాంటిది.

"కాంగ్రెస్‌లో ఏవాటిలోనో అభిప్రాయభేదాలున్నాయి 1952 మాట్లాడి, ఇక యితర పార్టీలకు చోటులేదన్న రీతి మాట్లాడి, రాజకీయాల్లో హెచ్చు తగ్గులుంటాయి. మళ్ళీ కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడింది ఢిల్లీలో కాకు ఉయ్యూరు కమ్యూనిస్టుపార్టీ బలంగా ఉందని చెప్పారు. మనం తిప్పుకవాడిని పెట్టలేదు కాకాని మంచి ధైర్యం ఉంది. జంకితే యుద్ధంలో - ఎన్నికల కూడా యుద్ధమేకదా - జయించలేం కమ్యూనిస్టులను ధైర్యంగా ఎదుర్కొన్న వీడు కాకాని ఉండడంవల్ల యిక్కడ కాంగ్రెసు గెలుపొందింది. కాంగ్రెస సంస్థ ముఖ్యం. అంతేకాని వ్యక్తులు కాదు. వ్యక్తులమీద కాంగ్రెస్ కార్యక్రమం మారదు ఎవరైనా పార్టీ సిద్ధాంతాలనుబట్టి వ్యవహరించవలసిందే సామ్యవాద సిద్ధాంతంపై ప్రజాస్వామ్యరీతిలో కాంగ్రెస్ లక్ష్యం ఎలాగవచ్చినా ప్రజాస్వామ్యం దెబ్బతినకూడదు, పంపాదించుకున్న స్వరాజ్యాన్ని ప్రజాస్వామ్యం ద్వారానే కాపాడుకోవాలి. దీనికితోడు సామ్యవాదంకూడ కావాలి. సమాజంలో హెచ్చుతగ్గు లుంటాయి; తప్పదు కాని యీ హెచ్చుతగ్గులు సాధ్యమైనంత తక్కువగాఉండాలి. అందరికీ విద్యావకాశాలు కల్పించాలి ఏపుట్టలో ఏ పాముందో చెప్పలేముకదా! ఇంతకరకే మా సామ్యవాదం కొందరు కూల్చే సామ్యవాదం కాదుమరి, తప్పులుకాల్చే సామ్యవాదం కాగకూడదు పట్టు సమతంగా కాంతి యుతంగా వ్యవహరిస్తాం దల్లపల్లి శాంతారావంటి ధనికుల దేశంలో బందనుటుంబా అన్నాయి, ఆర్థికాధికారం కొద్దిమంది చేతులలో ఉండకూడదు ఆ అధికారాన్ని తగ్గించి, కారిపై కంట్రోల్ పెట్టాలి, కాదు బుద్ధంగా, ప్రజాసమ్మతితో ప్రజాసంస్థలకు ఆ అధికారాలను తగ్గించాం? కాని దౌర్జన్యంగా కాదు

అప్పులు చేయవలసిన అవసరం

"మీ కోర్కెలు సమంజసమైనవి కాని వాటిని తీర్చడానికి ధనంచాలదు. పన్నులద్వారా వచ్చే డబ్బుతో పనులు చేయలేము కాగా ఉన్న పాగరకు 200 కోట్లు కావాలి పన్నులద్వారా అయితే ఇది ఎంతకాలానికి వస్తుంది? కాబట్టి నెమ్రాగాను అప్పులు తెస్తున్నారు. అయితే ఏ రష్యాలో, అమెరికాలో లాంగిపోకుండా, దేశప్రతిష్ఠను కాపాడుతూ మన అభివృద్ధినిమిత్తం ఆయన ఋణాలు చేస్తున్నాడు మనకు పన్నులద్వారా వస్తున్న డబ్బు రకరకాల ఖర్చులకు తూత్రమే సరిపోతోంది అభివృద్ధి కార్యక్రమాల కన్నిటికీ డబ్బున అప్పురూపంలో సంపాదించుకో వలసి ఉంది.

కాంగ్రెస్ అధ్యక్షుడుగా దేశం అంతా చూశాను. అయితే ఏదోగా కాకుగ్రామాలకు వెళ్లాను. రష్యాలో అణుశాస్త్రం ఎంత శీఘ్రంగా అభివృద్ధి పొందుతోందో చూడండి మనం కనీసం పిల్లలకోసం కళాశాలలు-వైద్య ఇంజనీరింగు మొదలైనవి నెలకొల్పుకోవాలి మన దేశంలో అన్నిరాష్ట్రాలలోకన్నా మన రాష్ట్రంలో పే కళాశాలలు ఎక్కువ, దేశాన్నికుటుంబంతో పోల్చుకోండి, ఇంట్లోవారి క్షేమం కోసం మీరిరగా స్వరాజ్యంకోసం త్రమపడాలి దేశం బాగు మత కుల విభేదాలపై చీలిపోయేలాలేగు బ్రిటిష్ వారికి కాని-లుగా ఉండవలసిన కాలం చీకటే."

జీవితమే క్షణికం

పూలమాలలు ఊరిగింపులవట్ల విరక్త తెలుపుతూ శ్రీ సంజీవరెడ్డి ఇలా అన్నారు "చిటికెడు డబ్బు వృధా చేయడం తగదు ఊరేగింపు ఓగంట తగ్గించి ఉంటే, మీ వివిధ ప్రశ్నలన్నీ వినియోగించేవాడిని అసలు మానవ జీవితమే క్షణికం ఉన్నంతలో ఏమి చేశామో ఆలోచించుకోవాలి.

కృష్ణాజిల్లా ముందంజ

కృష్ణాజిల్లాకు ఇద్దరు మంత్రులు, భావనమండలి ఉపాధ్యక్షుడు ఉన్నారు నిర్మాణాత్మక జిల్లాయిది అయితే నాకు సంతోషం చేయడానికిహక్కు యీజిల్లాకు కలిగి ఉంది ప్రజలు నాయకులు నిర్మాణాత్మకంగా ఆలోచించాలి రాజకీయంగా ముందుకుపోయిన జిల్లా మీరంతా కలిసి కృషిచేస్తే రాష్ట్రమే కాదు దేశమే ముందుకు పోతుంది జిల్లాలో బ్రహ్మయ్య కృషి వంతులు, బ్రహ్మయ్యగారు రామ్ నాయకత్వం వహించేవారు కాకపోతే మీరంతా కాంగ్రెసు అపేక్షిస్తున్నాను. పాలిటెక్నిక్ విషయాన్ని విద్యామంత్రికి వివరిస్తాను"

శ్రీ బ్రహ్మయ్య మాట్లాడుతూ ఏకనాయకత్వం వహిస్తే కాని దేశానికి స్వాతంత్ర్యం రాలేదనీ, ఆంధ్రకు పూర్వం శ్రీ ప్రకాశంగారినాయకత్వం ఉన్నదనీ, ఇప్పుడు శ్రీ సంజీవరెడ్డి ఆంధ్రకేసరికి వారసుడుగా ఏకైక నాయకుడనీ, ఆయనవహించాలో పర్వ సౌకర్యాలు కలుగుతాయని అన్నారు.

చెరకు ఉత్పత్తిదారుల కాంగ్రెస్ తరపున శ్రీ పుట్టగుంట శివరామకృష్ణయ్య స్వాగతప్రసంగం చదువుతూ చదువుతూ.

పట్టణ కాంగ్రెసు, ఉయ్యూరు, పమిడిముక్కల, నుంటూడు, గోపువాని పాలెం, కుమ్మమూరు, పెదపులూరు, ఖరీ లంక, ముదినేపల్లి పంచాయతీలు కూడ స్వాగతపత్రాలు చదివించారు

మంత్రులు శ్రీ శివరామప్రసాదీ, శ్రీ ఎం. ఆర్. అప్పారావు కూడ మాట్లాడారు.

అంతకుపూర్వం శ్రీ కాకాని వెంకటరత్నం స్వగ్రామమైన అమరూరులో మంత్రుల గౌరవార్థం రేసిటి విందు జరిగింది అనంతరం కాకాని అధ్యక్షతన అమరూరునుంచి ఉయ్యూరు వరకు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. చక్కగా, ఆకర్షణీయంగా అలంకరించిన రథంపై శ్రీయుతులు సంజీవరెడ్డి, శివరామప్రసాదీ, ఎం. ఆర్ అప్పారావు, గొట్టిపాటి బ్రహ్మయ్య, కె ఎల్ రావు, అడిపిన యయ్యారు ఊరేగింపులో, శ్రీ చెన్నపాటి కృష్ణమూర్తి నాయకత్వాన కిటికీ బస్సులు పాల్గొన్నవి.

గుంటూరుజిల్లా పరిషత్ 23 న-అధ్యక్షుని ఎన్నిక

గుంటూరు, ఏప్రిల్ 9 : గుంటూరు జిల్లా పరిషత్ అధ్యక్షుపదవికి తొలి శాసన ఎన్నిక జరుగనలదని శేడిక్కడ అధికార పూర్వకంగా తెలిసింది ప్రస్తుత అధ్యక్షులు శ్రీ మేడూరు బాగేశ్వరరావు యిటీవల రాష్ట్రప్రభుత్వం జరిగిన ఎన్నికలలో పోటీచేసి ఓడిపోయిన . కారణంగా యిప్పుడీ ఎన్నిక అవసరమైనది ప్రస్తుతం ఉపాధ్యక్షులు శ్రీ మేక గాలీబ్ సాహెబ్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు (స్వ వి)

కాశీవాడ 'గిల్డ్ ఆఫ్ సర్వీస్' వర్షరీ పాఠశాలలో ఇటీవల 'పే రెంట్స్ డే' జరిగినప్పుడు కాలబాలికలు 'పరుశేత్రం' అనే నాటకంలో కొన్ని భాగాలు ప్రదర్శించారు

అణ్వాస్త్ర పరీక్షా నిషేధం:

కెనెడీ, మాక్‌మిలన్ విజ్ఞప్తి నిక్రుశ్చేవ్ నిరాకరించడం ఖాయం

ఒకచెంప పరీక్షలకు సన్నాహాలు చేస్తూ ఒప్పందాన్ని కోరడంద్వారా అనిటాస్ వ్యాఖ్య

వాషింగ్టన్, ఏప్రిల్ 10.

అణ్వాయుధ పాటవపరీక్షా నిషేధ ఒప్పందానికి సమ్మతించవలసిందని సోవియెట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్‌కు అమెరికా అధ్యక్షుడు శ్రీ కెనెడీ, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తి అమెరికా సాగిస్తున్న కొన్ని సన్నాహాలనుంచి ప్రపంచం దృష్టిని మరలించి, ఏదో పేరుకోసం ప్రచారం సాగించడం వంటిదని సోవియెట్ అధికార వార్తా సంస్థ టాస్ వ్యాఖ్యానించింది.

వాతావరణంలో అణ్వస్త్రాలకి పరీక్షలు జరిపేందుకు తుది సన్నాహాలు జరుగుతున్న సమయంలో అమెరికా అధ్యక్షు కార్యాలయం అమెరికా-బ్రిటన్ సంయుక్త ప్రకటనను విడుదల చేయడం వాషింగ్టన్ పయత్నాన్ని చెప్పక చెప్పుచున్నదని వాషింగ్టన్‌లోని "టాస్" విలేఖరి బుక వార్తలో పేర్కొన్నాడు.

ఇంకా యిలా తెలియజేశారు.

"పరీక్షలపై జాతీయ ప్రాతిపదికపై మాత్రమే అజమాయిషీలు పుండాలనే సోవియెట్ ప్రతిపాదనను అమెరికా తిరస్కరించి సోవియెట్ దృష్టిలో గూఢచారి పనిఅయిన అంతర్జాతీయ అజమాయిషీల గురించే పట్టుబడుతున్నది.

"పరోక్ష దేశంలో వాతావరణంలో రేడియో, జలగర్భంలో రేడియో జరిగే పరీక్షలు స్వంత పాధనాలద్వారా తెలుసుకొనవచ్చునని పాశ్చాత్యరాజ్యాలే ఒకప్పుడు ఒప్పుకొన్న విషయం ఈ సందర్భంలో గమనార్హం."

సమగ్ర విజ్ఞప్తి వివరం

పరీక్షా నిషేధ ఒప్పందాన్ని శ్రీ క్రుశ్చేవ్ ఒప్పుకొనేంతవరకు చివరి నిముషం ప్రయత్నంగా కెనెడీ, మాక్మిలన్‌లు చేసిన విజ్ఞప్తిలో అంతర్జాతీయమైన తనిఖీల తిరస్కారానికి ఆయన (క్రుశ్చేవ్) కృతనిశ్చయుడైతే అమెరికా త్వరలో వాతావరణంలో తిరిగి పరీక్షలకు ఉపక్రమించక తప్పదని విశదపరచినవని తెలిపి సమస్యపై పునరాలోచన జరుపవలసిందని కోరింది.

శ్రీ మాక్మిలన్ విడిగా, స్వయంగా శ్రీ క్రుశ్చేవ్‌కు పంపిన సందేశంలో అంతర్జాతీయ అజమాయిషీ అనుమానాలను వృద్ధిపరచడానికి కాక, తొలగించడానికి ఉద్దేశించబడిందన్నారు అజమాయిషీని మాత్రప్రాయంగా ఆమోదించితే ప్రపంచ ప్రజానీకంలో కొత్త ఆశాభావం జనించగలదన్నారు

సమగ్ర 'విజ్ఞప్తిని శ్రీ క్రుశ్చేవ్ ఆమోదించే సూచనలు బహుశా లేవనే పాశ్చాత్య పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు

అమెరికా శేంద్రాల స్థాపనకు రష్యా సమ్మతిస్తే ఒప్పందానికి వ్యతిరేకి పుండగలదని కెనెడీ, మాక్మిలన్‌లు తమ సందేశంలో తెలిపినట్లేరు

శ్రీ మాక్మిలన్ విన్న కామన్సుసభలో ప్రసంగిస్తూ అమెరికా శేంద్రాలు గూఢచారి శేంద్రాలన్న రష్యా విమర్శ అపమంజసము, అసమర్థనీయ మూనని అన్నారు.

రాష్ట్రీ ఖాదీ గ్రామోద్యోగ ప్రదర్శనం

విజయవాడ, ఏప్రిల్ 10 ఆంధ్రప్రదేశ్ సర్వోదయ సమ్మేళన సందర్భంగా విజయవాడలో ఈనెల 26 న ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ ప్రదర్శనం ప్రారంభించబడి, మే 26 వరకు నిర్వహించబడుతుంది.

కేంద్ర శాఖల పునర్వ్యవస్థీకరణ

రాష్ట్రపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: వాణిజ్య పరిశ్రమలు ; ఉక్కు భారీ పరిశ్రమలు ; గనులు ఇంధనశాఖలద్వారా జరుగుతున్న పనులను పునర్వ్యవస్థీకరిస్తూ రాష్ట్రపతి నేడొక ఉత్తర్వు జారీచేశారు.

ఉక్కు భారీ పరిశ్రమలశాఖలో ఇకపై ఇనుము ఉక్కు (ఇంతకరకూ ఈ విభాగం ఉక్కు, గనులు, ఇంధనశాఖలో ఉండేది) విభాగమూ, భారీ పరిశ్రమల విభాగము (ఇంతకరకూ ఈ విభాగం వాణిజ్యపరిశ్రమల శాఖలో ఉండేది) ఉంటాయి.

భారీ పరిశ్రమలద్వారా ప్రాతశాఖ ఈ క్రింది విషయాలు చూస్తుంది బొగ్గు గనులతో సహా అన్ని పరిశ్రమలకూ కావలసిన ఇంజనీరింగు పరికరాల ఉత్పత్తి, భారీ విద్యుత్ పరికరాలు, యంత్ర పరికరాల ఉక్కు ఉత్పత్తితో సహా యంత్రాల ఉత్పత్తి చేసే పరిశ్రమలు, మోటారు కార్లు ఉత్పత్తి (ట్రాక్టర్లు డీజిలు ఇంజనులతో సహా) భారీ విద్యుత్ ఇంజనీరింగు పరిశ్రమలు, సిమెంటు, ఎరువుల పరిశ్రమలు, పైన పేర్కొన్నవాటికి చెందిన ప్రభుత్వరంగ పరిశ్రమలూ, వాటికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాల డైరెక్టర్ కార్యాలయం.

గనులు ఇంధనశాఖలో ఇదివరకు ఉక్కు గనులు ఇంధనశాఖలో ఉన్న గనులు-ఇంధనశాఖలు, బొగ్గుపుంటాయి

వాణిజ్య పరిశ్రమలశాఖలో భారీ పరిశ్రమలు మినహా మిగిలిన పారిశ్రామిక శాఖలన్నీ పుంటాయి

వాణిజ్య పరిశ్రమలశాఖలో ని వాణిజ్యవిభాగాన్ని రద్దుచేసి అర్థాశాఖ అంతర్జాతీయవాణిజ్యం అనే మరొక విభాగాన్ని ప్రవేశపెట్టారు.

పునరావాసశాఖను రద్దుచేసి ఈశాఖ ఇంతవరకూ చూస్తున్న పనిని నిర్మాణాలు, గృహాలశాఖక్రింద నూతనంగా ఏర్పాటుచేసిన పునరావాస విభాగానికి అప్పగించారు

గోపాలరెడ్డిచే స్వీయ శాఖా కార్యాలయాల సందర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 కేంద్ర ప్రభుత్వ రేడియో సమాచారశాఖమంత్రి శ్రీ కొజవాడ గోపాలరెడ్డి నేటి మధ్యాహ్నం తమశాఖ కార్యాలయాలను సందర్శించి వివిధ విభాగాల ప్రధానాధికారులతో మంత్రిత్వశాఖా నిర్వహణకు సంబంధించిన వివిధ విషయాలు చర్చించారు

పదవి విరమణచేస్తున్న రేడియో సమాచారశాఖల మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ శ్రీ గోపాలరెడ్డికి వ్యాకరణం పలికి మంత్రిత్వశాఖలోని అధికారులను పరిచయంచేశారు

శేంద్ర మంత్రిమండలి ప్రసార సమాచారశాఖ సేను కాబినెట్ మంత్రులూ, సహాయమంత్రులూ తమ తమ శాఖల భాధ్యతలు చూస్తున్నారు.

కొయిరాలా విడుదలకు కుట్ర

17 మందికి శిక్ష

జుల్మానాల విధింపు

ఖాట్మండూ, ఏప్రిల్ 9 : మాజీ ప్రధాని కొయిరాలా ప్రభుత్వాలను విధ్వంస శిబిరంనుంచి తప్పించటానికి కుట్ర చేశారనీ, విధ్వంసక చర్యలకు పాల్పడ్డారనీ ఆరోపించబడిన 17 మందికి ప్రత్యేక న్యాయస్థానం నేడు శిక్షలు జాల్మానా శిక్షలు విధించింది.

నిందితులలో 9 మంది కి తలా 6 ఏండ్లుశిక్షనూ, రూ 5000/-జాల్మానా విధించబడింది. మిగతావారికి కొంచెం తక్కువ శిక్షలుపడ్డాయి.

హంపీ వద్ద బస్సు బోల్తా

4 గురు యాత్రీకుల దుర్మరణం

(స్వీయ విశేషము)

హోస్పేట, ఏప్రిల్ 10: హంపి యాత్రికుల బస్సు ఒకటి మార్గమధ్యంలో బోల్తా కొట్టి నలుగురు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

చైత్రశుద్ధ పౌర్ణమికి హంపీలో జరిగే విరూపాక్ష స్వామి రథోత్సవాలకు హోస్పేటనుండి యాత్రికులను తీసుకొని వెడుతున్న బస్సు ఇది.

హంపీకి వెళ్లే యాత్రికులసంఖ్య వేలలో ఉంటుంది. వీరందరినీ హోస్పేటనుంచి హంపీకి చేర్చే బస్సుడ్రైవర్లు, ఒకరికన్న ఒకరు ముందుపోవాలని పోటాపోటీలుపడి బస్సులు నడపడం ఇలాంటి ప్రమాదాలకు హేతువు.

ప్రతివారుహాయిగా దరించదగినది

పనామా బనియన్లు

కొనుగోలుచేయుడి

పనామా హోసైరీస్ తిరుప్పూరు

మీ పైరులను నాశనముచేయు క్రిమి కీటకములను నివారించుటకు ప్రభుత్వమువారిచే సర్టిఫికేట్లు పొందబడిన

"కృషి రక్షా" బ్రాండు

ఎన్‌డ్రిన్ - డి.డి.టి. - బి.హెచ్.సి. మందులను వాడండి.

తూర్పుగోదావరి జిల్లాకు డిస్ట్రిబ్యూటర్లు:

రామకృష్ణ అండ్ కంపెని,

పండలపాక

ప్రతి పట్టణములోను డీలర్లు కావలెను

జయలక్ష్మీ యాత్రా స్పెషల్ - రాజమండ్రి

(స్థాపితం: 1937)

★ 51 వ సంపూర్ణ ఉత్తరదేశ యాత్ర ★

కాశ్మీరు, బదరీ, ద్వారక సహా

65 క్షేత్రములు — 7000 మైళ్ళు — 68 రోజులు

ది 29-4-62 న రాజమండ్రినుండి బయలుదేరును

3 వ తరగతి టిక్కెట్టు, రెండు పూటల భోజనం, బదరీ, కాశ్మీరు, ద్వారక బస్సు ఛార్జీలతో సహా రు 475/- మాత్రం

క్షేత్రములు:

సింహాచలం, పూరీ జగన్నాథం, కలకత్తా, గయ, కాశీ, ప్రయాగ, అయోధ్య, లక్నో, హరిద్వారం, బదరీ బ్రహ్మకపాలం, సంగల్ జాన్, అమృతసర్, పఠాన్‌కోట, జమ్మూ, కాశ్మీరు, కురుక్షేత్రం, ఢిల్లీ, మథుర, ఆగ్రా, ఉజ్జయిని, దాహోదు, వీరాంగం, గోమతీద్వారక, శేషీద్వారక కుండలేశ పంచద్వారకలు, అహమ్మదాబాదు, బరోడా, సూరత్, జలగాన్, అజంతా, ఎల్లోరా, మన్‌మాడ్, నాసిక్ రోడ్డు, బొంబాయి, పరుదాద్రీ, పండరీపురం, సికింద్రాబాద్, భద్రాచలం, బెజవాడ, రాజమండ్రి చేరును.

2 వ కాశీ యాత్ర

కాశీ, హరిద్వారం, ఢిల్లీ సహా 29 రోజులు

ది 10-5-62 న రాజమండ్రినుండి బయలుదేరును

3 వ తరగతి టిక్కెట్టు రెండుపూటల భోజనంతో సహా రు 195 మాత్రం

క్షేత్రములు సింహాచలం, పూరీ జగన్నాథం, కలకత్తా, గయ, కాశీ క్షేత్రం, ప్రయాగ, అలహాబాద్, అయోధ్య, లక్నో, హరిద్వారం, హృషీకేశం, లక్ష్మణ ఝూలా, ఢిల్లీ, మథుర, ఆగ్రా, ఝాన్సీ, కాశ పూరీ మీదుగా బెజవాడ, రాజమండ్రి చేరును

టిక్కెట్లు స్వల్పముగ మాత్రమే గలవు బయలుదేరు ముహూర్తాలు టిక్కెట్టు 1 కి రు. 25/- అడ్వాన్సు పంపి, సీటు రిజర్వుచేసుకొనుడు.

పూర్తి వివరములకు: కె యల్ యన్. శాస్త్రి, పీఠంపేట్ రాజమండ్రి.

నానాయికి పెరుగుతున్న పన్నుల భారం

ప్రగడ కోటయ్య ప్రకటన

వేలూరు, ఏప్రిల్ 10: రకరకాలుగా విధింపబడుతున్న పన్నుల భారాన్ని సామాన్య ప్రజానీకం భరించుట కష్టమని, ఇది వారికి "మూలిగే నక్కపై తాటికాయపడ్డ"ట్లుందని ఆంధ్ర రాష్ట్రజాతీయ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటించారు.

శ్రీ ప్రగడ కోటయ్య ప్రకటనలో యింకా యిలా పేర్కొన్నారు:

"ఏప్రిల్ నెల దిగ్గరకొస్తున్నదంటే ఆంధ్ర ప్రజానీకం హైదరాబాదులో వున్న శాసనసభా భవనంపై దృష్టి పెట్టి ఏ రకం కొత్తపన్నులు మన నెత్తిన పేడతాయో అని ఆదుర్దాతో చూస్తుంటారు

మూడవప్రణాళికా కాలంలో కొత్త పన్నులద్వారా 450 కోట్ల రూపాయిలు సంపాదించవలసి వుంటుందని ఆర్థిక మంత్రిగారు చెప్పారు. ప్రణాళికా కాలంలో ఒక సంవత్సరం గడిచిపోయింది ఇంకా 4 సంవత్సరాలు మిగిలివున్నాయి మిగిలిన కాలపు ఎనిమిది సంవత్సరాలలో సంవత్సరం 1కి 11 కోట్ల రూపాయల చొప్పున ప్రజలపద్దనుండి పన్నులు రాబట్టాలి.

అనుదినం పెరిగిపోతూవున్న ఆహార పదార్థాల ధరలు ఒకవైపు, భరించలేని దారిద్ర్యం ఒకవైపు, ఎరుగుపాలుగలేని సంపాదనతో జీవితావసరాల ఎన్నింటినో సంపూర్తిగా యిప్పటికే మోయలేని పన్నుల భారంతో సామాన్య పౌరుడు జీవయాత్రలు సాగిస్తుంటే "మూలిగే నక్కమీద తాటికాయ పడ్డదన్నట్లు" కొత్త పన్నులు వచ్చి పెత్తి మీద పడుతూనే వున్నవి

"దేశం స్వాతంత్ర్యం పొందినదరి ఒక తృప్తి కల్పిస్తే, సామాన్య ప్రజల జీవితాలలో ఏమీ అభివృద్ధి కనుపించుటలేదు స్వాతంత్ర్యం పొందినప్పటినుండీ అటు శేంద్రప్రభుత్వం, యిటు రాష్ట్రప్రభుత్వము యిష్టంవచ్చినట్లుగా పన్నులు వేస్తున్నారు పన్నులు వేయరాదని కాగు, వేయకుండు, ప్రతిదానికీ ఒక హద్దు వుండాలి

"స్వాతంత్ర్యం వచ్చినతర్వాత శేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఏ రీతిగా పన్నులను పెంచుతూ వచ్చినవో చూడండి

1948-49 వ సంవత్సరంలో శేంద్ర ప్రభుత్వం 18 వస్తువులమీద మాత్రమే సెంట్రల్ ఎక్సైజు పన్ను విధిస్తూ వుండేది ఆ 18 వస్తువులమీద వాటిపై 51 కోట్ల 66 లక్షలరూపాయలు గా బడి వుండేది. క్రమక్రమంగా 1930-61 వాటికి పన్ను విధించే వస్తువుల సంఖ్య 89 కి పెంచారు ఈనాడు యీ 89 వస్తువులమీద 894 కోట్ల 98 లక్షల రూపాయలు రాబడివస్తూంది. ఇదిగాక స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతి భారత ప్రభుత్వం పోస్టులుచార్జీలు పెంచింది గ్రేట్వేచార్జీలు పెంచింది ఫ్లాంపు డ్యూటీ పెంచింది

ఇదేస్థాయిలో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా అనేకవిధాలుగా పన్నులు విధిస్తూవచ్చింది. వాటిలో ముఖ్యమయినవి (1) అమ్మకాలపన్ను రేట్లు హెచ్చింపు చేసింది (2) ఆహారధాన్యాలపై కొనుగోలుపన్ను వేసింది. (3) ఈజాంధూములమీద పూర్తి పన్ను విధించింది (4) నీటి తీరువా రేట్లు హెచ్చింపు చేసింది (5) భూమి శిస్తు పరావస్థాయీకరణ పేరుతో కొంత పన్ను హెచ్చించింది (6) భూమిశిస్తు మీద క్రమానుగతమైన సరిచార్జి విధించింది

ఈవిధంగా మన రాష్ట్రప్రభుత్వం పన్నులు విధించింది. అటు శేంద్ర ప్రభుత్వం, యిటు రాష్ట్రప్రభుత్వం యీరీతిగా సామాన్యపౌరునిపై పన్నుల భారం పెంచుతూవుంటే ఎంతకాలం మనం యీబరువు మోయ్యాలి? ఏదో పోషకాహారం పనూజ్యవస్థ ఎప్పుడో వస్తుందని యిప్పటినుండీ యీ పన్నుల గుదిబండలు మోసుకుంటూ ఎంతకాలం జీవితాలు వెళ్ళబుచ్చగలం? దీనికి తగు సహాయం ఆలోచించకపోతే సామాన్య పౌరుని జీవితం దుర్భరమైపోతుంది."

రాష్ట్ర బడ్జెట్ లో కొత్త పన్నుల విధింపు

ఆర్థికశాఖ ఉత్తర్వు

హైదరాబాదు, ఏప్రిల్ 10: రాష్ట్ర ఆర్థికశాఖ ఈ క్రింది ఉత్తర్వు జారీచేసింది.

రాష్ట్ర బడ్జెట్ లో కొత్త పన్నులు విధించి ఆదాయం పెంచుకోవలసి వచ్చినందున ఈ క్రింద పేర్కొనబడిన వస్తువులపై పన్ను విధించడమైనది.

(1) అమ్మకాలపన్ను రేట్లు హెచ్చింపు చేసింది (2) ఆహారధాన్యాలపై కొనుగోలుపన్ను వేసింది. (3) ఈజాంధూములమీద పూర్తి పన్ను విధించింది (4) నీటి తీరువా రేట్లు హెచ్చింపు చేసింది (5) భూమి శిస్తు పరావస్థాయీకరణ పేరుతో కొంత పన్ను హెచ్చించింది (6) భూమిశిస్తు మీద క్రమానుగతమైన సరిచార్జి విధించింది

ఈవిధంగా మన రాష్ట్రప్రభుత్వం పన్నులు విధించింది. అటు శేంద్ర ప్రభుత్వం, యిటు రాష్ట్రప్రభుత్వం యీరీతిగా సామాన్యపౌరునిపై పన్నుల భారం పెంచుతూవుంటే ఎంతకాలం మనం యీబరువు మోయ్యాలి? ఏదో పోషకాహారం పనూజ్యవస్థ ఎప్పుడో వస్తుందని యిప్పటినుండీ యీ పన్నుల గుదిబండలు మోసుకుంటూ ఎంతకాలం జీవితాలు వెళ్ళబుచ్చగలం? దీనికి తగు సహాయం ఆలోచించకపోతే సామాన్య పౌరుని జీవితం దుర్భరమైపోతుంది."

సైకిల్ భాగాలు మార్చేటప్పుడు బ్రాంటన్ వారివే వాడండి

బ్రాంటన్ వారి సైకిల్ భాగాలు అప్పుడు సులభంగా దొరుకుతున్నాయి. బ్రాంటన్ సైకిల్ భాగాలు ఎంతో ఖచ్చితంగానూ, శక్తివంతంగానూ ఉండేటట్లు తయారు చేయబడుతున్నాయి. పూర్వం దిగుమతి అవుతుండే బ్రాంటన్ సైకిల్ భాగాలు మీకు పరిచితమైనవే. అప్పుడు తయారవుతున్నవి కూడా వాటి మాదిరిగానే వుంటాయి. కనుక మంచిది దొరికే టప్పుడు మరొకటి ఎందుకు వాడడం?

బ్రాంటన్ సైకిల్ భాగాలు

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా అంబత్తూరు (మదరాసు)





JWT/TIC-1719

గంటల పంచాంగం

శ్రీ శుభకృన్నామ సం॥ చైత్ర శు॥ అష్టమి 1962 సం॥ ఏప్రిల్ 12 గురువారం గు॥ అష్టమి వ 2-5; పునర్వసు వ 11 31; వర్జ్యం రా॥ 8-21 ల 10 7 మ.

శ్రీ శుభకృన్నామ సం॥ చైత్ర శు॥ అష్టమి గురువారం

లక్ష్మీ పవిత్రోత్సవం ఏప్రిల్ 13 శుక్రవారం శ॥ ఉ॥ గం॥ 4-3, పుష్యమి వ [illegible] శ॥ 4-20 వ

ఆంధ్రపత్రిక

ఒకరోజయని యొకరించిన
కకరకర తుష్టియము తన మనంబున కగు బా
ధలుడుగక పని సేయుమనిన
కకాయుణము పరమధర్మపథమును శెల్లన్
(మహాభారతము)

శ్రీ శుభకృన్నామసంవత్సర చైత్ర శుక్ల అష్టమి
గురువారం

లఘుపరిశ్రమలు

ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వవిధానాలుఎట్టివో ఎట్లా వుంటాయో వివరిస్తూ మంత్రులయిన వారు మాట్లాడుతున్నారు. అట్లా ప్రజలు ప్రభుత్వవిధానాలను తెలుసుకోవానికి వీలు ఏర్పడుతున్నది. ఈ పద్ధతిని అనుసరించే, రాష్ట్ర లఘుపరిశ్రమల మంత్రి, డా॥ లక్ష్మీనరసయ్య హైదరాబాదులో పారిశ్రామిక విస్తరణపథకాల శిక్షణ కేంద్రంలో ఈ లఘుపరిశ్రమల విషయమై జరగవలసివున్న కొన్ని పనులను గురించి మాట్లాడారు. ప్రస్తుతం లఘుపరిశ్రమలు పట్నాలలో కేంద్రీకృతం అవుతున్నాయని, వాటిని పల్లెలకు మళ్ళించవలసిన అవసరంవున్నదని వారుచెప్పారు.

ఇదే అర్థం ఇచ్చేమాటలు మూడవ ప్రణాళికలో కూడా వున్నాయి. మూడవ ప్రణాళికలో ఈ పరిశ్రమలకు సంబంధించిన విధానాన్ని వివరిస్తూ "గ్రామసీమలలోను, చిన్నపట్టణాలలోను ఈ పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహాన్ని" ఇవ్వవలసివుంటుందని ప్రణాళికా రచయితలు పేర్కొన్నారు. అంతేగాక, ప్రస్తుతం ఈ చిన్న పరిశ్రమలు నగరాలలోను, పెద్ద పట్టణాలలోను కేంద్రీకృతం అవుతున్నాయని,ఆపద్ధతిమంచిది కాదని, చిన్న పట్టణాలలో పల్లెలలో ఈ పరిశ్రమలు పెంపొందేట్లు చూడాలని లఘుపరిశ్రమలను గురించిన విభాగంలో ఇంకోచోట పేర్కొన్నారు. అందువల్ల ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికా సంఘం చెప్పిన ఈ విధానాన్ని అనుసరించడంలో లేనబబు ఏమీలేదు.

కాని ఈ లఘుపరిశ్రమల విషయంలో ప్రణాళికాసంఘం ఆలోచనలే అంతగా పొందికగా వుండినట్లు కన్పించడం లేదు. లఘుపరిశ్రమల అభివృద్ధికి ప్రతిపదికములైన పారిశ్రామిక వాడలను పెద్దపెద్ద పట్టణాలలో, నగరాలలో స్థాపించాలన్న విధానం ఒక్కటి ఈ లఘుపరిశ్రమలను భారీపరిశ్రమలకు అనుబంధిత పరిశ్రమలగా పెంపొందించాలన్న ఏర్పాటు ఒకటి ఈ పరిశ్రమలను గ్రామాలకు తరలించే విషయంలో అడ్డువస్తున్నాయి. అంతేగాక గ్రామపరిశ్రమలను, కుటీరపరిశ్రమలను, లఘుపరిశ్రమలను ఒకే ఎత్తులో పెట్టి ఆలోచనలు సాగించడం వల్లను, మరి పెట్టుబడి పద్ధతుల విషయంలో సాంకేతిక నైపుణ్యం అవసరాల విషయంలో వాటికి వీటికివున్న తేడాను గుర్తించినా నిశితం ఆలోచనలు చేసేటవ్వడు ఆ తేడా విస్తరించడం వల్ల కూడా ఇక్కడ కొన్ని ఇబ్బందులు కల్గుతున్నాయి.

చిన్న తరహా పరిశ్రమల పద్దులో గ్రామపరిశ్రమలు పేరు, కుటీరపరిశ్రమలుపేరు, లఘుపరిశ్రమలుపేరుగా వ్యవహారం పడి పిస్తున్నారు. లఘుపరిశ్రమలు లక్షలమీద పెట్టుబడిగల పరిశ్రమలు.ఇప్పుడు కేంద్రప్రభుత్వం ప్రకటించినవిధానం ప్రకారం 10 లక్షలు పెట్టుబడిగల పరిశ్రమకూడా లఘుపరిశ్రమ క్రిందకే వస్తుంది. ఈ రకం పరిశ్రమలలో సైకిళ్ల పరిశ్రమ, ఎలక్ట్రిక్ మోటార్ల పరిశ్రమ, మెషిన్ పరికరాల పరిశ్రమ, కుట్టుయంత్రాల పరిశ్రమ మొదలైనవి చేరివున్నాయి. ఇట్టి వాటిని పల్లెలకు తరలించాలన్నా, ఆ పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన రవాణా సౌకర్యాదికాలను చూపించాలన్నా ఇప్పుడు మన పల్లెలలో సాధ్యమయ్యేవిషయం కాదు. మన పల్లెలలో చాలాభాగం - ఇంకా రైలురోడ్ల సంగతి తీసి అవతల పెట్టినా,మామూలు రోడ్లకయినా సమీపంలోలేవు. అందువల్ల పైన పేర్కొన్న పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన రవాణా సౌకర్యాదికాలు లేకుండా ప్రణాళికలో ఆ మాటలు వున్నాయి గదా అని, వాటినే అధికారంలో వున్న వారు కూడా పల్లెల్లో లాభంలేదు. రాష్ట్రంలో పరిస్థితులు ఏమిటి, రాష్ట్రం అభివృద్ధి ఏ దశలో వుంది, ఉన్న పరిస్థితులలో మనం చేయవలసిన ఆలోచనలు ఎట్లా వుండాలి?—ఇన్నీ ఆలోచించుకోవలసివుంటుంది. అట్లా ఆలోచించకుండా ప్రకటించే అభిప్రాయాలు వాచా నిలిచిపోతాయేగాని, కార్యరూపం దాల్చవు. అట్లా కార్యరూపం ధరించని ఆలోచనలు చేసి లాభం లేదు. అందువల్ల అభివృద్ధి కలిసిరాదు.

మన రాష్ట్రంలో ముందు గ్రామాలలో సంప్రదాయ సిద్ధంగా వుంటున్న పరిశ్రమలను అంతరించిపోకుండా చూచుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ప్రణాళికా సంఘం వారే ఈ రకం పరిశ్రమలు ఎదుర్కొంటున్న కష్టాలను ఇట్లా వివరించి వున్నారు. "గ్రామపరిశ్రమలతో సహా వ్యక్తిగత లఘుపరిశ్రమలు గ్రాత్త సాంకేతిక పద్ధతులను అనుకరించకపోవడం వల్ల, వ్యవస్థవిషయంలో గ్రాత్తపద్ధతులను అవలంబించని కారణంచేతను ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోలేక పోతున్నాయి. అందువల్ల సరుకు అమ్మకం, ఉత్పత్తి తగ్గి, ఆ పరిశ్రమలలో నిరుద్యోగ సమస్య ప్రబలం అవుతున్నది. ఈ రకం సమస్యలు సాంప్రదాయికమైన పరిశ్రమలలో అధికంగా ఉప్పతిల్లుతున్నాయి." రాష్ట్రప్రభుత్వం ముందు ఈ రకం సమస్యలను ఎట్లా పరిష్కరించాలో ఆలోచించుకోవలసి వుంటుంది. అట్లా చేయని పక్షంలో గ్రామాలలో అనాదిగా వుంటున్న ఈ పరిశ్రమలే గాక, గ్రాత్తగా అక్కడకు మళ్ళించాలని చూస్తున్న ఇతర పరిశ్రమలు కూడా గుంటపూలు పూస్తాయి.

కొలంబో, ఏప్రిల్ 11: శ్రీలంకలో బ్రిటిష్ అధీనావున్న కట్టకటపటి నౌకాశ్రయం నిన్న శ్రీలంక ప్రభుత్వానికి అప్పగింపబడింది. బ్రిటిష్ నౌకాదళం పతాకం తొలగి, అక్కడ శ్రీలంక నౌకాదళపతాకం ఎగుర వేయబడింది.

నిర్బంధాలు సడలిస్తేనే మళ్ళీ టిబెట్‌తో వర్తక ఒప్పందం

చైనా అభ్యర్థనకు భారత్ పరిత.:

మాజీ ఉపమంత్రి లక్ష్మీ మీనన్ వెల్లడి

బొంబాయి, ఏప్రిల్ 10: భారత టిబెట్ వ్యాపారంమీద విధించిన రకరకాల నిర్బంధాలను తొలగించి, భారతప్రతినిధి బృందం ఒకటి లాసాలో స్వేచ్ఛగా పనిచేయగలిగేటట్లు అనుమతించేవరకు టిబెట్‌పై చైనా భారత దేశాలు చేసుకున్న జడంబడికను పొడిగించే అవకాశం లేదని వెనుకటి కేంద్ర మంత్రిమండలంలో విదేశాంగ వ్యవహారాల శాఖ ఉపమంత్రిగా పనిచేసిన శ్రీమతి లక్ష్మీమీనన్ నేడిక్కడ తెలియజేశారు.

జూన్ 31 న అఖరు కాలపరిమితి ఉన్న యీ ఒడంబడికను పొడిగించవలసివచ్చినట్లయితే చైనా ఆర్థిర్థించింది.

శ్రీమతి మీనన్ యిక్కడి అంతర్జాతీయ సదస్సు సభ్యులతోపాటు ప్రసంగిస్తూ టిబెట్‌ను గురించిన యీ చైనా, భారతదేశాల ఒడంబడిక 1954 లో ఏ పరిస్థితులలో సంతకాలైనదీ వివరించారు "ఆ ఒడంబడికలో టిబెట్‌పై చైనా పార్శ్వభౌమాధికారాన్ని భారతదేశం అంగీకరించిందని అమె చెప్పారు ఆ సమయంలో అంతకంటె మరేమీ చేయటానికి వీల్లేకపోయిందని ఉన్నదానిలో అడిపెట్టుకుని శ్రీమతి మీనన్ తెలిపారు. చరిత్రాత్మకంగా టిబెట్ చైనాలో భాగంగానుంటూ ఉన్నదనీ టిబెట్‌లో స్వపరిపాలనకు చైనా దోహదం కలిగిస్తుందని ఆశించటంకంటె భారతదేశం చేయగలిగిందేమీ లేదనీ అన్నారు.

"ఈ ఒప్పందం సంతకాలైనప్పటి నుంచి తీగ జారడం ప్రారంభమైంది. చైనా యీ ఒడంబడిక పరతులను పాటించకుండా లాసాలోని భారత ప్రతినిధి బృందం రాకపోకలమీద నిర్బంధాలు విధించింది డబ్బు పెట్టింపులమీద నిర్బంధాలు విధించి, టిబెట్‌ప్రజల కరెన్సీని మార్చివేసి, యింకా యీ ఒడంబడిక నిరుపయోగమయ్యేటట్లు కొద్దికొద్దిగా అన్నిరకాల నిర్బంధాలు విధించి, భారత్ టిబెట్ మధ్య సంప్రదాయసిద్ధంగా వస్తున్న వ్యాపారాన్ని ఛిన్నాభిన్నం చేసింది.

కమ్యూనిస్టుదేశంలో జోక్యములు అధికదేశంలో ఒకచోటినుంచి యింకోచోటుకు పోవటానికి ఎన్నో నిర్బంధాలుంటాయి. అలాంటప్పుడు విదేశయాత్రలే యిక చెప్పనే అవసరంలేదు.

కాని టిబెట్‌పై జరిగిన చైనాభారత ఒప్పందంలో భారతీయుల రాకపోకలమీద అలాంటి నిర్బంధాలేవీ పేర్కొనబడలేదు. అయితే తరువాత తరువాత భారతీయ బృందం లాసాలో పని చేయటం దుష్కార్యం కావటంవల్ల, దరమిలా ఆ బృందాన్ని ఉపసంహరించవలసి వచ్చింది" అని ఆమె చెప్పారు.

ఈ ఒడంబడికను పొడిగించాలన్న చైనా అర్థిర్థనను ప్రస్తావించి ఆమె యింకా యిలా అన్నారు; "ఈ ఒడంబడికను పొడిగించటానికి భారతదేశం అంగీకరించేముందు చైనా కొన్ని నిబంధనలను పాటించాలి. టిబెట్‌లో భారత బృందం రాకపోకలమీద, వ్యాపారంమీద, సరుకు మార్చిడిమీద డబ్బు బదిలీమీద విధించిన రకరకాల నిర్బంధాలను చైనా ఉపసంహరించుకోవలసి వుంటుంది. ఇవన్నీ తొలగేవరకు భారత టిబెట్‌ల వ్యాపార ఒడంబడిక సంతకాలయ్యే అవకాశం లేదు. కేవలానే యీ ఒడంబడికకు అసలు విలువే ఉండదు."

చైనా దురాక్రమణ

చైనా ఏపరిస్థితులలో, భారత భూభాగంమీద దురాక్రమణ జరిపింది భారతచరిత్రలో యీ దేశం ప్రప్రథమంగా తన ఉత్తరసరిహద్దును రక్షించుకోవలసిన అవసరం ఎట్లా ఏర్పడ్డదీ గూడా శ్రీమతి మీనన్ వివరించారు

ఇంకా చైనా దూరాక్రమణవాదాన్ని గురించి, తన యిరుగుపొరుగు దేశాలతో వ్యవహరించేటప్పుడు ఉద్రిక్తతను పెంచటం, కదలించటం, మళ్ళీ పెంచటం మళ్ళీ కదలించటం- యీ రకమైన చైనా పట్టు విడుపు విధానాన్ని గురించి ఆమె సుదీర్ఘంగా ప్రస్తావించారు. చైనీయులు తమ వెనుకటి దూరాక్రమణాన్ని దాచుకొని, ఆ వెనుకటి దూరాక్రమణ భాగాలను యిరుగుపొరుగు దేశాల భూభాగాలను తిరిగి సంపాదించగలమని ఆశిస్తున్నట్లు కనిపిస్తున్నదన్నారు.

పిల్లల పాఠ్య పుస్తకాలలోగూడా చైనీయుల దూరాక్రమణవాదధోరణి విదేశీయులకంటె తమ అధ్యక్షుని చూపించబడుతున్నది అన్నారు.

భారతదేశం, ఉత్తర సరిహద్దులో అన్ని రక్షణ బలాలను పటిష్టం చేయటానికి బాధ్యమైనంతవరకు అన్ని కర్తవ్యాలు తీసుకుంటున్నదని శ్రీమతి లక్ష్మీ మీనన్ హామీయిచ్చారు

ఆల్జీరియా పరిపాలన

పోలీసు అధికారిగా ముస్లిం నియామకం

పారిస్, ఏప్రిల్ 10: స్వయంనిర్ణయ హక్కు అమలు జరిగేలోగా తాత్కాలికంగా ఆల్జీరియాలో పోలీసుదళాధిపతిగా శ్రీఒమర్ కొబాడి అనే ముస్లిం నియమింపబడ్డారు ఈయన పయిదా పట్టణానికి ఫిఫ్త్‌గా పుంటుబ్నారు ఇది పరలో ఫ్రెంచి సైన్యంలో పనిచేశారు

నేటినుంచి తాత్కాలిక పాలక మండలి ఆల్జీరియాలోని పరిపాలనా శాఖలపై అధ్యక్షం వహిస్తుంది. ఇంగులో 9 మంది ముస్లిములు శాశ్వత యూరపియన్లు పున్నారు. తాత్కాలిక పోలీసు బలగంలో 60 వేలమంది పుంటారు వారే ఫ్రెంచివారు ఇంకా బ్యాంక్ ఆఫ్ ఆల్జీరియా, వాయుమార్గ సంస్థ, రేడియో-టెలివిజన్, రవాణా, న్యాయనిర్వహణ, కరెన్సీలపై పెత్తనం సాగిస్తూనే పుంటారు.

ఆల్జీర్స్‌లో నేడు యూరపియన్లు 7 గురు ముస్లిములను చంపారు. ఆరోజు ఇళ్లను ప్లాస్టిక్ బాంబులతో ధ్వంసం చేశారు, ఒక యూరపియన్ పోలీసును కాల్చి చంపారు.

ఆల్జీర్స్ విశ్వవిద్యాలయంలోని న్యాయశాస్త్ర విభాగంలో ప్లాస్టిక్ బాంబు పేలుడువల్ల నష్టం జరిగింది.

గోర్డెరోయిర్ పట్టణంలో తాత్కాలిక ప్రభుత్వం కార్యస్థావరం ఏర్పరచుకుంది

ఫ్రెంచి భారపరిపాలనా సిబ్బంది సంఘం తన లక్షమంది సభ్యులకు పత్రాలు పంచిపెడుతూ భవిష్యత్తులో ఏర్పడనున్న విదేశీప్రభుత్వం క్రింద పని చేయబోమని సంతకాలు చేయవలసిందిగా కోరుతోంది

వచ్చేఏడుకూడా దేశానికి తీవ్రమైన మిడుతల బాధ

రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10 1962-63 లో కూడా దేశానికి మిడుతలబాధ తీవ్రంగా వుంటే అవకాశం వున్నదని అందుకు రాష్ట్రాలన్నీ సర్వసిద్ధమై వుండాలని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖ రాష్ట్రప్రభుత్వాలకు హెచ్చరిక చేసింది.

మిడుతలదండు నివారణ కార్యక్రమాలకుగాను రాష్ట్రమెంక విడూనాన్ని ఏర్పాటుచేసుకోగల అవకాశాన్ని పరిశీలించమని మంత్రిత్వశాఖ కోరింది.

ఈ విషయమై కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలకు లేఖలు వ్రాసింది. రాజస్థాన్, గుజరాత్, పంజాబ్‌లో ని షెడ్యూల్డ్ ఎడారి ప్రాంతాలలో సుమారు 60,000 చ. మైళ్ల మేరగల భూమిలో కేంద్రప్రభుత్వం మిడుతల నివారణ కార్యక్రమాన్ని స్వయంగా యూనుకుంటుంది. మిగతా ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించవలసిన బాధ్యత ఆయా రాష్ట్రప్రభుత్వాలదేనని కేంద్రప్రభుత్వం పల్లడి చేసింది. కేంద్రప్రభుత్వం వృక్ష సంరక్షణాభివృద్ధి రాష్ట్రాలకు యథాశక్తి సాయపడుతుంది

ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్‌వంటి కొన్ని రాష్ట్రాలు ప్రత్యేక సంస్థలను ఏర్పాటు చేసుకున్నాయి. మిడుతల భయంవున్న ఇతర రాష్ట్రాలుకూడా ఆ పద్ధతిని అనుసరించటం శ్రేయస్కరమని కేంద్రం తెల్పింది

కెన్యాటామంత్రి పదవీ స్వీకారం

నైరోబీ, ఏప్రిల్ 10: కూర్చు ఆఫ్రికా జాతీయ యూనియన్ నేడు కెన్యా రాజ్యాంగ వ్యవహారాలు, ఆర్థికాభివృద్ధి శాఖల మంత్రిపదవిని స్వీకరించారు.

వందరాసు వార్తలు

గుల్లాతీ కమిషన్‌కు మేయర్ విజ్ఞప్తి

మద్రాస్, ఏప్రిల్ 11: మదరాసు నగరములో నీటిసరఫరాగురించి కృష్ణా గోదావరి నదులనుండి నీటిని సరఫరా చేయవలసిన అవసరాలను వివరిస్తూ ఏప్రిల్ 18 న మేయర్ శ్రీ కుచేలర్ గుల్లాతీ కమిషన్‌కు ఒక విజ్ఞప్తిని సమర్పించనున్నారు ఆరోజున కమిషన్ సభ్యులు కార్పొరేషన్‌ను సందర్శిస్తారు.

జాతీయగీతగానంపై కార్పొరేషన్ చర్చ

జాతీయగీతమును సంగ్రహ పాఠమును గానము చేయాలా, పూర్తి పాఠమును గానముచేయాలా అనే అంశము నిన్న జాయింట్ కౌన్సిల్ కార్పొరేషన్ సమావేశంలో చర్చకు వచ్చింది గవర్నరు రాష్ట్రపతి పాలనలో పుత్సవాలలో పూర్తి పాఠము గానము చేయాలని, మిగతా సందర్భాలలో సంగ్రహపాఠము గానచేయ వచ్చునని భారత ప్రభుత్వమువారు పుత్తర్వు ఇచ్చినట్లు కమిషనర్ తెలియజేశారు కార్పొరేషన్ బ్యాండువారు పూర్తి పాఠము గానము చేయాలని శ్రీ పక్షిరాజాజోపాలన్ అన్నదానిపై ఈ చర్చ జరిగింది కమిషనరు వివరణ నిన్న అనంతరము పాఠశాలల్లో పూర్తి పాఠము గేయాలని సభ్యులు సూచించారు

శాసనపరిషత్ ఎన్నిక

శ్రీ కె అంబజగన్‌ను మద్రాస్ - దంగల్పట్ ఉపాధ్యాయుల నియోజకవర్గమునుండి శాసనపరిషత్‌కు ఎన్నికైనట్లు ప్రకటించారు. వీరితో అయిదు గురు పోటీచేసి ఓడిపోయారు.

పారిశుధ్య రక్షణ చర్యలు

నగరములో పారిశుధ్య రక్షణకొరకు అవసరమైన సిబ్బందితో కాలువను దళాలను ఏర్పాటు చేయాలని నగరపాలక సంఘం కమిషనర్ చేసిన సూచనను మద్రాస్ ప్రభుత్వమువారు ఆమోదించి అందుకు చర్యలు తీసుకొని అవ్వవోసం దరఖాస్తు పంపవలసిందిగా కమిషనర్‌కు సూచించారు న్యూసెన్సుకేసుల పరిష్కారమునకు సంచార న్యాయస్థానాలను ఏర్పాటు చేస్తారు.

'భద్రతామండలి అభిశంసన పక్షపాతంతో కూడిన పనే'

—ఇజ్రేల్‌ప్రధాని విమర్శ

యెరూసలెం (ఇజ్రాయిల్ విభాగం), ఏప్రిల్ 10: ఇజ్రేల్‌ను వ్యతిరేకంగా భద్రతామండలి సభ్యులు నిన్న ఒక అభిశంసన తీర్మానాన్ని ఆమోదించటంలో పక్షపాతంతో వ్యవహరించారని ఇజ్రాయిల్ ప్రధాని శ్రీ బెన్‌గురియన్ నేడు ఆరోపించారు.

పార్లమెంటు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ బెన్‌గురియన్ అమెరికా తీరణిని బహిర్గతమవ్వవలసి వైఖరిని నిశితంగా విమర్శించారు.

ఇజ్రేల్‌ను శాసించేటి వైఖరిని అనుసరిస్తున్నారని అరబ్ రాజ్యాల జాయన నిందించారు.

అంతర్జాతీయ శాంతిభద్రతల నిర్వహణకు భద్రతామండలి తన చర్యలు తీసుకునేటప్పుడు ఇజ్రేల్ ఆత్మరక్షణ హక్కును వినియోగిస్తూనే ఉంటుందని శ్రీ బెన్‌గురియన్ అన్నారు.

(మార్చి 15 వ తేదీన గలిలీ సముద్ర ప్రాంతంలో గల సిరియన్ స్థావరాలపై ఇజ్రేల్ జాడి చేసినందుకు అభిశంసిస్తూ భద్రతామండలి నిన్న తీర్మానించింది ఈ జాడి నుండిలో ఉత్తర్వుల నతిక్రమించుటమేనని అభిప్రాయపడి ఇకముందు ఇలాంటి జాడులు జరుపకూడదని ఇజ్రేల్‌ను భద్రతామండలి కోరింది)

మైసూర్ గవర్నర్‌కు సెలవు మంజూరు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: ఏప్రిల్ 19 నుండి 10-12 వారాలపాటు ఢిల్లీలకు వెళ్లి రావటానికి మైసూర్ గవర్నర్, సుహేరాజా శ్రీ జయచామరాజఒడయార్ బహదూర్‌కు సెలవు మంజూరు చేయబడిందని రాష్ట్రపతి భవనంనుండి వెలువడిన ప్రకటన తెలియజేసింది

మహారాజా సెలవు సమయంలో మైసూర్ శాసనసభ గవర్నర్‌గా రాష్ట్రపతి శ్రీ బంగళదాస్ మంఘారాం వ్యవహరిస్తారని నియమించినట్లు ప్రకటన పేర్కొన్నది.

రూర్కెలా ఎరువుల ఉత్పత్తి ఫ్యాక్టరీ

ఆగస్టు 1 న ఉత్పత్తికి

పుపక్రమణ: శ్రీ ముఖర్జీ వెల్లడి

రూర్కెలా, ఏప్రిల్ 8: రూర్కెలాలో భారత ఎరువుల ఉత్పత్తిసంస్థకు కి కోట్ల వ్యయంతో నిర్మించిన ఎరువుల ఉత్పత్తి కర్మాగారం ఆగస్టు 1 వ తేదీన ఉత్పత్తిని ప్రారంభిస్తుందని సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ బి. కె. ముఖర్జీ పత్రికా ప్రతినిధులకు వెల్లడి చేశారు

"ఈ ఏడాది మధ్యంతరం కర్మాగారం 1 2 లక్షల టన్నులనత్రజనిని ఉత్పత్తి చేస్తుందని భావిస్తున్నట్టు వారు తెల్పారు.

కర్మాగారానికి కావల్సిన పరికరాలలో అనుకున్నదానికన్నా ఎక్కువభాగాన్ని సంస్థ స్వదేశంలోనే సంపాదించగల్గిందని, భారత పరిశ్రమ ఇట్టి భారీ రసాయనిక కర్మాగారాన్ని ఏర్పాటు చేయగల అవకాశమున్నదని శ్రీ ముఖర్జీ తెల్పారు

హిందూ ధర్మాదాయ సంఘ నివేదిక

'మే' చివరి వారంలో ప్రభుత్వానికి సమర్పణ

హరిద్వార్, ఏప్రిల్ 10: హిందూ ధర్మాదాయుల సంఘ సభ్యుడు స్వామి హరిహరానందతీర్థ నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ సంఘం ఉద్దేశముండినంతలో ఏప్రిల్ 18 నుండి సమావేశమై తన ముసాయిదాను నివేదికను పరిశీలిస్తుందని, మే చివర వారంలో ప్రభుత్వానికి సంఘ నివేదిక సమర్పించబడుతుందని తెల్పారు.

ఈ సంఘం మార్చి 1960 లో ఏర్పాటు చేయబడింది. జాస్టిస్ పి. పి. రామస్వామి ఈ సంఘానికి అధ్యక్షుడుగా వున్నారు.

చేతివృత్తుల అభివృద్ధిపై అంతరాతీయ సభ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: 'పదుగురు కళాల్లో చేతివృత్తుల అభివృద్ధి' అనే అంశంపై ఏప్రిల్ 12 నుండి 19 వరకు న్యూఢిల్లీ, పెరి నీలలో జరిగే అంతరాతీయ సమావేశంలో పాల్గొనటానికి చేటి పాయంత్రం భారత ప్రతినిధి యూనియన్ అధ్యక్షులాలు, శ్రీ ఉమ కమలాదేవి ఛట్టోపాధ్యాయ ఢిల్లీకుండి ప్రయాణమై వెళ్లారు.

పరిశ్రమలకు కొలిమి నూనె

బొగ్గుకుబదులు వాడేందుకు ఏర్పాట్లు

బెంగుళూరు, ఏప్రిల్ 10: దక్షిణాదిన పరిశ్రమలు బొగ్గుకుబదులు కొలిమి నూనెను వాడేట్లు చూచేందుకు తగు పథకాలను ఇండియన్ ఆయిల్ కంపెనీ సిద్ధం చేస్తున్నది. రష్యానుండి వాలా మంచిరకం కొలిమినూనె-11 వేల టన్నులు-తీసుకొంటుంది ఇట్టివలె దిగుమతి చేసి కొచిన్‌లో నిల్వచేస్తుంది. త్వరలో దీనిని దక్షిణాదిన విక్రయిస్తారు. పరిశ్రమలలో బాయిలర్ ఇంధనంగా దీనిని వుపయోగించడం జరుగుతుంది. నాలకుమాదా పరిపరా చేస్తారు. సిమెంటు, గ్లాస్, పింగాణి, రసాయనిక పరిశ్రమలకు బొగ్గుకుబదులు పరిపరా చేస్తారు. ఒకటిండు కొలిమినూనె 18 వేల బ్రిటిష్ థర్మల్ యూనిట్లు వేడిమి వుంటుందని ప్రయోగాలవల్ల తేలింది.

జర్నలిసుల ఫెడరేషన్ అధ్యక్షుడుగా బెనర్జీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: 1962-63 సంవత్సరానికి భారత వర్కింగ్ జర్నలిసుల ఫెడరేషన్ అధ్యక్షుడుగా, శ్రీ ఆధీర్ బెనర్జీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వచ్చేనెలలో జరుగనున్న ఫెడరేషన్ దశమ వార్షిక సమావేశానికి వారు అధ్యక్షత వహిస్తారు.

ఎనిమిది నెలల్లో ఇరియన్ వదలాలి

డచ్చివారికి, సుకర్నో హెచ్చరిక

జకార్తా, ఏప్రిల్ 9: ఎనిమిది నెలలలోగా డచ్చివారు పశ్చిమ ఇరియన్ నుంచి ఖాళీచేసి వెళ్లకపోయినట్లయితే, అవసరమని తోచినపక్షంలో యుద్ధానికి సిద్ధం కావలసిందని అధ్యక్షులు శ్రీ సుకర్నో నేడు విమానబల విన్యాస సందర్భంలో హెచ్చరించారు. రెండేళ్లపాటు పమితి వర్గీకరణలో ఇరియన్ పరిపాలనను ఇండోనేషియా స్వీకరించటానికి అమెరికా సూచించిన పథకాన్ని సూత్రప్రాయంగా ఆమోదించినట్లు చెప్పారు.

విజయవాడలో రైల్వే సప్తాహోత్సవం

విజయవాడ, ఏప్రిల్ 10: ప్రభుత్వ రంగంలో జరిగిన పనులలోకల్లా ఎక్కువ మందికి ఉద్యోగము చూపించేది రైల్వేలేనని అంతేగాక జాతిజ్వాలా ఖజానాకు ఎక్కువ ఆదాయం కూడా లభిస్తోందని ఆంధ్రప్రదేశ్ కార్మిక పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు నేటిరాత్రి చెప్పారు రైల్వే ఉద్యోగుల శ్రమఫలితమే ఈ మిగులుకు కారణమన్నారు

రైల్వే సప్తాహవధిలో మూడురోజుల శ్రీ జి. ఎస్. రాజు రైల్వేలలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు

దక్షిణరైల్వే విజయవాడ డివిజన్‌లో మూడురోజులపాటు శ్రీ పి. ఎస్ పరమేశ్వరన్ పుత్సవాలను ప్రారంభించారు.

లేఖలు

రేణిగుంట-తిరుచినాపల్లి ఎక్స్‌ప్రెస్సు

ఏప్రిల్ మొదటి శుక్రవారంనుండి రేణిగుంట-తిరుచినాపల్లికు, తిరుచినాపల్లి-రేణిగుంటకు కొత్తగా ఎక్స్‌ప్రెస్సు రైలును ప్రవేశపెట్టియున్నారు. ఇది వరకు మొదట యీ ఎక్స్‌ప్రెస్సుబండి బయలుదేరు కాలములోనే ఒక పాసింజరు బండి రేణిగుంట కొట్టాడి, విల్లుపురం, విల్లుపురంనుండి తిరుచినాపల్లికు నడుపుచుంటిరి యీ విధముగా మూడు పేరు వల్లలో పాసింజరు బయలుదేరు మొండి నడి అయండ్ రేణిగుంట - తిరుచినాపల్లి 121 మైలు తిరుచినాపల్లి-రేణిగుంట 122 మైలు గా మార్చియున్నారు. మరియు కాలమాత్రం మార్చలేదు. మొదట ఏసీసీక్లాసులో బండిని నిలుపుచుండిరో అట్లే యిప్పుడుగూడా నిలుపుతున్నారు. కాటి పాసింజరు బండికి నేడు ప్రవేశపెట్టిన క్రొత్తఎక్స్‌ప్రెస్సు బండికి నిలాంటి తేడా కనబడుటలేదు. అయితే చార్లీలుమాత్రం హెచ్చించియున్నారు. దీనివలన ప్రయాణీకులకు రెట్టింపుచార్జీల భారంపడినప్పటికీ లాభంలేదు. ఇదివరకుగా మనుషులు గూడా జరుగుచుండేది. ఎక్స్‌ప్రెస్సు త్వరగా తీసుకపోవుచుండని ప్రయాణీకులు ఆశించుటేదానికి నేడు విరుద్ధంగా కనబడుతున్నది. కాబట్టి రైల్వే అధికారులు, యీ ఎక్స్‌ప్రెస్సుబండిని ప్రవేశపెట్టుటలో ప్రయాణీకులకు సౌకర్యములు కల్పించుటకు చిన్న చిన్న స్టేషన్లలో రైళ్లను ఆపుటకు చేసుకుంటే త్వరగా నడుపు ఏర్పాట్లు చేయాలని లేకున్న ప్రస్తుతం హెచ్చించియుండు చార్జీలట్లు అన్యాయముగా వసూలు చేయుటకు ఆంధ్రరాష్ట్రములో చేర్చు చేసినట్టే కాగలదు. అంతేగాకుండా టకు అధ్యంతరముచేయగలదా? యీ విషయమందు ఆంధ్రజాయకులు తమక్షేమ బోధులకు ప్రయాణీకులు విసుగొందు పరిస్థితులకు ప్రయాణీకులు రవాణా చార్జీలవలన రైల్వే అధిక ఆదాయం ప్రతియేడు పెరుగుచున్నది చార్జీలు గూడా పెంచాలనే ఉద్దేశం గూడా గలదు. ప్రయాణీకులకు పొరకాలు అత్యావసరం ఇండ్లు ఆలస్యంగా పోవుచుండునట్లుచూడవలెను ఎక్స్‌ప్రెస్సు బండి వేగం చూచునా, మధ్యమధ్య చిన్న చిన్న స్టేషన్లలో నిలుపుటందు పట్టు చేయాలని రైల్వే అధికారులను అర్థిస్తున్నాను.

సి. వి. సిద్ధయ్యశాస్త్రి (చిత్తూరు)

* * *

నదీజలాల సమస్య!

ఆర్యా, లోగడ శ్రీ ప్రకాశం పంతులవగారు కృష్ణా ఆంధ్ర జాయకులు బెంగల్పట్టువరకు ఆంధ్రభూమియనియు అంతవరకు ఆంధ్రరాష్ట్రములో చేర్చవలయునని అనాడు ఎంతమొరపెట్టుకున్నను అది ఆంధ్రభూమికి సంబంధించినదికాదు తమిళజాయకులకు మరి మొరలాలకించినవారు లేరు

తొలాడు బెంగల్పట్టువరకు కృష్ణా నది తీరప్రాంతమునకు సంబంధించిన భూమియనియు అంతవరకు కృష్ణా గోదావరిజలాలు ప్రవహించవలయునని మద్రాసు జాయకుల కేంద్ర ప్రభుత్వమునకు పంపుకొనిన మెమొరాండము సమర్పించి శ్రీ గుల్లాతీ కమిషనుగూడ అందుకు సమ్మతించి నదీజలాల సమస్యలో మద్రాసు రాష్ట్రమును చేర్చుటనుబట్టి బెంగల్పట్టు ప్రాంతము కృష్ణా తీరప్రాంతమని అనగా ఆంధ్రప్రాంతమని మద్రాసు జాయకులు, గుల్లాతీకి మీమను ఒప్పుకొన్నట్లేగదా? మరియు పరిపాలనా పాలధ్యమున కేంద్రగదా? మరియు పరిపాలనా పాలధ్

ఇరియన్ సమస్యపై రాజీకి అమెరికా కొత్తప్రయత్నం

వాషింగ్టన్, ఏప్రిల్ 10 — పశ్చిమ ఇరియన్‌పై ఇండోనీషియా, నెదర్లాండ్సుమధ్య సంప్రతింపులు జరిగేటట్లు చేసేందుకు అమెరికా ప్రయత్నిస్తున్నదని విదేశాంగశాఖ నేడు వెల్లడించింది

అయితే, అమెరికా మధ్యవర్తిగా ఇటీవల చేసిన ఒక ప్రయత్నం ఇండోనీషియా అమోదం పొందినా, నెదర్లాండ్సేతర అనుయాయాలు కలిగించిందన్న వార్తలపై వ్యాఖ్యానించటానికి విదేశాంగశాఖ ప్రతినిధి లింకన్‌వైట్ నిరాకరించారు. ఆయన ఇంకా ఇట్లా అన్నారు గతమాసం వాషింగ్టన్ మీటింగులో ఇండోనీషియన్లు, డచ్చివారూ సంప్రతింపులు సాగించినప్పుడు మూడవ పక్షస్థులుగా శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ వ్యవహరించారు అయితే అది ఆయన వ్యక్తిగత హోదాలో చేశారా, అమెరికా ప్రభుత్వ ప్రతినిధిగా కాదు

ఇరియన్‌నుంచి డచ్చివారు నిష్క్రమించాలనీ, రెండేండ్ల పాటు ఆ దీవి సమితి పర్యవేక్షణక్రింద వుండాలనీ, ఆ కాలంలో డచ్చి పాలకుల స్థానే ఇండోనీషియన్లను ఏర్పాటు చేయాలనీ శ్రీ బంకర్ ఒక ప్రతిపాదన చేసినట్లూ, ఇండోనీషియా మాత్రప్రాయంగా దానిని అంగీకరించగలదనీ ఇండోనీషియా విదేశాంగమంత్రి సుభాందియో గత కొద్దికాలం చివరలో వెల్లడించి వున్నారు

ఈ కొత్త మధ్యవర్తిత్వ ప్రయత్నం డచ్చివారికి నచ్చలేదనీ, అదీగాక యీ ప్రతిపాదన గురించి తెమతో సంప్రతిందుకుంటానే శ్రీ బంకర్ ఇండోనీషియన్లతో చర్చించి వుండటం కూడా వారికి కష్టం కలిగించిందనీ హేగ్ నుంచి వార్తలు వచ్చాయి

శ్రీ బంకర్ యీ ప్రతిపాదనను రెండు పక్షాలూ ఒకేసారి అందచేశారనీ ఇవ్వాళ శ్రీ వైట్ అన్నారు

సుకర్నో అభిప్రాయం

ఇండోనీషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో నిన్న పశ్చిమ సుమత్రాలోని పాలెంబాంగ్‌లో ఒక పెద్దసభలో మాట్లాడుతూ, ఇరియన్ ఈ సంవత్సరంలో ఇండోనీషియాలో చేరిపోయే మాట నిజ్జయమయితే, ఆ పని సమితిద్వారా జరిగితే తమకు అభ్యంతరంలేదని అన్నారు.

ఏప్రిల్ 27 న కాశ్మీర్ చర్చ

బిక్యనాజ్ఞసమితి, (న్యూయార్క్), ఏప్రిల్ 10: ప్రస్తుత కార్యక్రమం ప్రకారం ఏప్రిల్ 27 వ తేదీన భద్రతామండలిలో కాశ్మీర్‌పై చర్చ తిరిగి ప్రారంభిం కాగలదని పాకిస్తాన్ ప్రతినిధులకు నిన్న సాయంత్రం ఒక్కడ తెలియజేశారు.

కాశ్మీర్ సమస్యను ఎప్పటికి పరిష్కరించక తీరవలసినదని భారత్, పాకిస్తాన్‌లను, మండలి సభ్యులను కోరినట్లని, అందరికీ ఏప్రిల్ 27 అనుకూలమైన తేదీగా కన్పించిందని అంటున్నారు.

గంగానదిలో పడవ బోల్తా

15 మంది మరణం

భగల్‌పూర్, ఏప్రిల్ 10: నిన్న రాత్రి భగల్‌పూర్ జిల్లాలోని ఫోఘా గ్రామం సమీపంలో గంగానదిలో ప్రయాణంచేస్తున్న ఒక నాటుపడవ మునిగిపోయింది. 30 మంది ప్రయాణీకులు రక్షింపబడ్డారు మిగతా 15 మంది ఆచూకీ ఇంకా తెలియరాలేదు వారు మరణించి వుంటారని భావిస్తున్నారు.

ఢిల్లీ మేయరుగా కాంగ్రెస్ అభ్యర్థి గెల్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9. నేడు ఢిల్లీ పురపాలక సంఘం మేయర్‌గా శ్రీ మాతాదీన్ అహ్మద్ (కాం) ఎన్నికయ్యారు. వారు జనసంఘ్ అభ్యర్థి, శ్రీ విజయకుమార్ మల్హోత్రాను 66 వోట్ల తేడాతో ఓడించారు

డిప్యూటీ మేయర్‌గా శ్రీ కేశ్ రాజ్ ఛాద్రి (కాం) ఎన్నికయ్యారు పురపాలక సంఘంలోని పార్టీల బలాబలాలు: కాంగ్రెసు 74, జనసంఘ్ 6, కమ్యూనిస్టులు, స్వతంత్రులు చెరో ఇద్దరు

బొంబాయి, ఏప్రిల్ 10: ఉద్యోగులకు కల్పించదలచిన బోనస్ విషయమై బోనస్ సంఘం, యజమానుల సమాఖ్యలను, యజమానుల సంఘాలను, వాణిజ్య మండలులను, కార్మిక సంఘాలను మొదలైనవాటికి 3 ప్రశ్నలుగల ఒక ప్రశ్నావళిని జారీచేసింది. ఇది రెండు భాగాలుగా ఉంది.

సంజీవయ్యతో తగాదా ఏమీలేదు

ఎప్పుడైనా సరే మంత్రిగా చేరవచ్చని సంజీవరెడ్డి ప్రకటన

బెంగుళూరు, ఏప్రిల్ 11 ఆంధ్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు, తనకు ఎలాంటి తగాదాలేదని, మంత్రిగా చేరమని ఆహ్వానించాను, ఎప్పుడైనా చేరవచ్చు ఇబ్బందిమీ లేదనీ, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నేడిక్కడ పత్రికావిలేఖరుల ప్రశ్నలకు జవాబుగా చెప్పారు. మరుసటి సంజీవయ్య మంత్రివర్గంలోని రక్షణ మంత్రులను తన మంత్రివర్గంలోకితీసుకున్నానని కాలం గడిచినకొద్దీ స్పర్థలేవైనా వుంటే పర్దుకొంటాయి తొందరపడేయక్కరలేదు" అని ముఖ్యమంత్రి అన్నారు మరికొన్ని ప్రశ్నలకు ఆయన జవాబిస్తూ "పత్రికలద్వారా బయలుపడాలని లేదు" అన్నారు

పంజాబులో పెద్దమంత్రివర్గం ఏర్పాటుగురించి అడిగగా "అది చాలా చిక్కుతో సతమవుతున్న రాష్ట్రం భాషా సమస్య, మతి సమస్య, పరిహద్దుసమస్యలు కూడా అనేక సమస్యలున్నాయి. మంత్రివర్గం ఏర్పాటు చేయడం చాలా కష్టం శ్రీకైరాన్ అస్వస్థ మాత్రే జాలి చేస్తుంది" అన్నారు.

చిక్కులన్నీ తొలగిస్తే మంత్రి వర్గాలను విస్తరించేయాలని అధిష్ఠానవర్గం లభిస్తుంది అయితే ఇరవైమంది ఖచ్చితంగా పాటించాల్సిన నియమనిబంధ నేమీ లేదని స్పష్టంచేశారు

లిస్బన్ ఆరోపణ

లిస్బన్, ఏప్రిల్ 8: లిస్బన్ విశ్వవిద్యాలయ విద్యార్థుల అందోళనకు కమ్యూనిస్టు ఏజంట్లే కారణమని, గట్టి చర్యలు తీసుకోవలసి వస్తుందని ప్రభుత్వం హెచ్చరించింది

ఇరిగేషన్ ప్రాజెక్టులు

కేటాయింపు 4.22 కోట్లు పూర్తిగా ఖర్చు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 10: పబ్లిక్ వర్క్స్ శాఖవారు 1961-62 లో భారీ, మధ్యరకము, మైనర్ ప్రాజెక్టులకు కేటాయించిన రు 4.22 కోట్లను పూర్తిగా ఖర్చుచేశారు

దీనితోడు పరిశీలనలపద్దు నుండి మళ్లించిన రు 70 లక్షలు కూడా ఇరిగేషన్ పథకాలక్రింద ఖర్చుఅయింది

వర్తమానసంవత్సరం కృష్ణాడెల్టాలో రెండవపైరుకు 2½ లక్షల యకరాలకు కేటాయించారు

నైరుతి, తూర్పువాగులు విఫలమై వందున అనంతపురం జిల్లాలో వ్యవసాయం మూలికుకు ఇబ్బందులు ఎక్కువ అయినాయి ఈ ఇబ్బందిని తొలగించే నిమిత్తము తుంగభద్ర ఎగువ కాలవ నిర్మాణమును చురుకుచేశారు ఇందు వలన కి వేలమందికి పని లభించింది.

మంత్రుల కార్యక్రమాలు

హైదరాబాద్, ఏప్రిల్ 9: ఆరోగ్యశాఖమంత్రి శ్రీ శివరామప్రసాద్ కృపాకల్లా సుడివాడ పోటాడు, తిమిరి, వరహాపాలెం, ఇబ్రహీంపట్నం వెళి 15 వ తిరిగి వస్తారు

* * *

ఆర్థికమంత్రి శ్రీ కొత్తపల్లి సోమనందరెడ్డి 11 వ తేదీన విజయవాడ వెడతారు ఏలూరు, నరసాపురం పోటవెళ్లి 15 తేదీకి తిరిగి వస్తారు.

* * *

విద్యామంత్రి శ్రీ పి వి రాజా 11 వ విశాఖపట్నం వెళ్ళి 12 వ తేదీన విమానములో హైదరాబాదుకు తిరిగి వస్తారు

ముఖ్యమంత్రి కార్యక్రమం

హైదరాబాద్, ఏప్రిల్ 9: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి విమానములో 12 వ తేదీన ఢిల్లీ వెళ్ళి 17 వ తేదీన తిరిగి వస్తారు

సముద్రంలో కొట్టుకుపోతున్న 19 మంది భారతీయుల రక్షణ

పక్షంరోజులు తిండి నీళ్లు లేక అల్లాడి బర్మీస్ నౌకలో రంగూన్ చేరిన ఉదంతం

రంగూన్, ఏప్రిల్ 9: సముద్రంలో 15 రోజులపాటు తిండి తిప్పలులేకుండా ఒకబోటులో ప్రయాణంచేస్తూ, గట్టుచేరుకోలేక చివరకు ఒక బర్మీస్ నౌకచే రక్షింపబడిన 19 మంది సాహసోపేతమైనగాథ ఒకటి తెలియవచ్చింది. ఈ 19 మంది భారతీయులే.

నికోబార్ దీవులలో ఒక దీవినుండి 24 మంది క్రైస్తవులు తమ మిత్రులను చూచేనిమిత్తం మరొక నికోబార్ దీవికి ప్రయాణంకట్టారు. కాని సముద్రుడు వారి ప్రయాణానికి విఘాతం కలిగించాడు ఉధృతమైన చలిగాలి అలల తాకిడికి, తోడుగాలికి, వారిబోటు వారి తిప్పి ఆ సముద్రంలో ఎటు చూచినా జానెడు నీళ్లు అల్లాడటం మొదలెట్టింది అంతా బోటునుండి క్రిందకు త్రోసివేయ బడ్డారు. అయినా ఎలాగో తూడుకుని తిరిగి జానితో అంటిపెట్టుకుని జానితో పాటేయగపాగారు

దగ్గరవున్న ఆహారమంతా అయిపోయింది ఐదు రోజులకాలం గడిచింది సముద్రంలో ఆహారం తగలేదు. 15 రోజులపాటు అలా తిండి, నీరు, లేక యమయాతనలకు గురియైనారు ముందు చెండలో కూడిపోయారు.

ఈ దారుణయాతనలకు గురియైన 24 మందిలో 5 గురు ప్రాణాలు కోల్పోయారు, 19 మంది మిగిలారు. అందులో ఒకరు స్త్రీ. ఈమె పేరు మాగ్డలిన్ తమ మొదర్తి ఆ దనిపోయిన 5 గురిలో ఒకరు

"మేము నిరసించిపోయాం. ఇక ప్రాణాలపై ఆశ వదలుకున్నాం, ఘనంతుంటికి అంతిమప్రార్థన గావించాం ఆహారపదార్థాలు ఖాళీకాగానే మాట్టు బట్టలు తీసివేసి, చిన్న ముక్కలను నీటిలో జాగ్రత్తపెట్టి వాటిని నమిలి తిని ఆకలి తీర్చుకున్నాం. ఆ సమయంలో భగవంతుడు మా ప్రార్థన అలకించాడా అన్నట్లు ఒక నౌక మాకు దూరంలో కనుపించింది. వెంటనే మా ఫ్లాష్‌లైట్స్ ఆటు గురిచేశాం" అని శ్రీ ఆకాస్ వివరించారు.

యు. యస్. ప్రోం ఆశీనాకా నిరిని ఆదుకున్నది. జ్వరం వచ్చినవారికి తగిన చికిత్స చేశారు.

బర్మా నావికులు తమ బట్టలు కొన్ని తీసి వీరికి కట్టుకునేందు కిచ్చారు. వీరందరినీ ఆఖిల బర్మా సమితి సంఘం శ్రద్ధగా చూస్తున్నది. తిరుగు ప్రయాణం కోసం ఎదురుచూస్తున్నారు.

నర్సులకు గ్రామాల్లో సేవచేసే వీలు

నర్సు ప్రతినిధుల సభ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: రాష్ట్రాలలో పని చేస్తున్న నర్సులందరికీ కనీసం రెండేళ్ళు గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే అవకాశం వుండాలని నిన్న ముగిసిన నర్సు ప్రతినిధుల సభ సూచించింది.

నర్సింగ్ వృత్తిలోచేరే స్త్రీలకు సర్వ సామాన్య విద్యలో మంచి ప్రమాణం వుండాలని కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ కార్యదర్శి, శ్రీ వి ఆర్ టాండన్ అన్నారు.

నర్సులుగా చేరబోయే స్త్రీల కనీస వయోపరిమితి ఇప్పటివరకే 17 ఏళ్ళు వుండాలని అంతకన్నా తగ్గింపబడకూడదని పెక్కుమంది సభ్యులు భావించారు. వివాహితులైన నర్సులకు తగిన సౌకర్యాలు కల్పించి వారిని భార్యామణులుగా చూడవలసి వుంటుందని సభ్యులు పేర్కొనటంలో సమంజసం లేదని కూడా పేర్కొంటారు.

నర్సింగ్ వృత్తిని చేపట్టటానికి తగిన అర్హతలను కల్పించాలనికూడా కోరింది

'నీరు ఎంతఉందీ నిర్ణయిస్తాం కాని పంచేది మేముకాదు'

కృష్ణా, గోదావరి నదీజలాల సంఘ అధ్యక్షుడు గుల్జారీలాల్ నందా

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10.

కృష్ణా గోదావరి నదులలో లభించే నీటిని గురించి, ఆ నీటిని ఎలా వినియోగించాలనుకుంటున్నారనే విషయాన్ని గురించి తాము కేంద్ర ప్రభుత్వానికీ, రాష్ట్ర ప్రభుత్వాలకూ నివేదిక అందచేయవలసి ఉన్నదని కృష్ణా గోదావరి నదీజలాల విషయంలో నియమితమైన గుల్జారీలాల్ సంఘ అధ్యక్షుడు నేడిక్కడ వెల్లడించారు.

తమ నివేదిక ప్రాతిపదికగా ప్రభుత్వాలు నదీజలాల పంపిణీని నిర్ణయిస్తాయనీ, ఆ పని తాము చేయబోవటంలేదనీ ఆయన అన్నారు

నుల్జారీ సంఘం నేడు న్యూఢిల్లీనుండి మద్రాసు వచ్చింది శ్రీ గుల్జారీతోపాటు శ్రీ ఆర్ సి హూనా, శ్రీ డి డి. జానీలు కూడ నేడు మద్రాసు చేరుకున్నారు.

నదులలో ఎంత నీరు లభిస్తుందో తాము ప్రభుత్వానికి నివేదించగలమనీ, ఆ నీరు అవసరాలకు ఎక్కువగానీ, లేక తక్కువగానీ కావచ్చునని, అవసరాలేమిటో కూడ తాము తమ నివేదికలో వివరించగలమనీ శ్రీ గుల్జారీ అన్నారు

'మమ్మల్ని విచారించమని కోరిన అంశాలలో మరొక విషయం ఉంది గోదావరినుండి జలాలను కృష్ణకు మళ్లించటం సాధ్యమేనా, అలా అయితే ఎంత నీటిని అలా తరలించవచ్చు అనే విషయాన్ని కూడ మేము పరిశీలించవలసి ఉంది. ఇది కేవలం సాంకేతికమైన విషయం. సాంకేతిక సమాచారం ప్రాతిపదికగా ఈ విషయమై నిర్ణయం తీసుకోవటం జరుగుతుంది.' అని శ్రీ గుల్జారీ అన్నారు.

మద్రాసు సరకారికి మంచినీరు సరఫరా చేయవలసినదన్న అభ్యర్థన కనీసం మానవతాకారణాలకల్లా అయినా మానుధూతితో పరిశీలించగలరా అని ఒక విలేఖరి ప్రశ్నించగా 'సరకారికి కావలసిన నీటిని ఎక్కడో అక్కడ అన్వేషించి కనుగొనాలి దానిని గురించిన ప్రశ్నలేమీ లేదు' అని శ్రీ గుల్జారీ అన్నారు

తమకు మద్రాసు ప్రభుత్వం నివేదించిన సమస్యలను అతిసాన్నిహిత్యంలో ఉండి పరిశీలించటమే తమ కర్తవ్యమనీ, మానవేచ్ఛా మనుషుంటున్న ఘనములను అయాప్రాంతాలకు వెళ్లి పర్యటించటం, మాకు ఎలా జరుగుతున్నది, అందులోని లోపాలు ఏమిటి అని పరిశీలించటం తమ పర్యటన లక్ష్యమనీ శ్రీ గుల్జారీ అన్నారు, 'మేము సమర్పించనున్న నివేదికను గురించి ఊహాగానాలు చేయటం మాకు ఇష్టంలేదు' అని ఆయన అన్నారు

మద్రాసుకు నీటిసరఫరా చేయటానికి అధ్యంతరం తెలియజేస్తూ ఏ రాజకీయ వర్గాలు అయినా సమాజక్షేమం సమర్పించాయా అని ఒక విలేఖరి ప్రశ్నించగా తమకు అన్ని రకాల పత్రాలూ అందుతున్నాయని శ్రీ గుల్జారీ అన్నారు 'మేము సమాజక్షేమ స్వీకరిస్తాం. చెప్పినది వింటాం' అని శ్రీ గుల్జారీ అన్నారు, మా అభిప్రాయాలు చెల్లడింద సవరణలేని విషయాలంటే వాటి ప్రమేయానికి మేము పోము' అని ఆయన అన్నారు.

తమ సంఘాన్ని నియమించేటప్పుడు ఏవేవి విషయాలు పరిశీలింద వలసిందని కోరారో ఆ విషయాలన్నీ పరిశీలింద గలమని శ్రీ గుల్జారీ అన్నారు.

గుల్జారీసంఘం మద్రాసు రాష్ట్రంలో రెండు రోజులపాటు ఉంటుంది. ఈ కాలంలోనూ దక్షిణ ఆర్కాటు, చెంగల్‌పట్టు జిల్లాలలోని కొన్ని పాడుబడి ప్రాంతాలనూ, మద్రాసు నగరానికి నీటి సరఫరాచేయగల మూలకాలనూ పరిశీలిస్తారు గుల్జారీసంఘం చెన్నపురి దూర జిల్లా తిరుగు ప్రయాణంలో పాండిచేరీ సందర్శించి వస్తారు. ఏప్రిల్ 12 వ తేదీన రెడ్‌హిల్స్, పోలవరం రిజర్వాయర్లను సందర్శించి ఆరోజువారి పూండీ చేరుకుంటారు. ఆ రోజు మధ్యాహ్నం మద్రాసు ప్రభుత్వ పనివాలయంలో గుల్జారీ సంఘ సభ్యులు మద్రాసు మంత్రులతో చర్చలు జరుపుతారు

లోక్ సభ తాత్కాలిక సభాపతి

సేఠ్ గోవిందదాస్ నియామకం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10: ఏప్రిల్ 16 వ తేదీన కొత్త లోక్‌సభ ప్రథమ సమావేశం అరంభం అయినవాటినుండీ సభాపతి ఎన్నిక జరిగేవరకూ లోక్ సభ సభ్యుడు సేఠ్ గోవిందదాస్‌ను సభాపతి విధులను నిర్వహించ వలసిందిగా రాష్ట్రపతి నియమించారు ఈ నియామకం రాజ్యాంగంలో 95 వ ఆర్టికల్ 1 వ క్లాజుక్రింద జరిగింది

లోక్ సభ సభ్యులు సేఠ్ గోవిందదాస్, శ్రీ హుకామ్ సింగ్ మునాఫిర్ లలో ఏ ఒక్కరి సమక్షంలోనైనా లోక్ సభ సభ్యులు ప్రమాణస్వీకారం చేయవచ్చునని రాష్ట్రపతి ఉత్తర్వుచేశారు వీరి నియామకాలు రాజ్యాంగంలోని 99 వ ఆర్టికల్ ననుసరించి జరిగాయి.

"దేశోద్ధారకు"ల విగ్రహ ప్రతిష్ఠాపన

తాడికొండలో సన్నాహాలు

తాడికొండ, ఏప్రిల్ 8 స్థానిక గాంధీ పార్కుపద్ద బస్సు స్టాండు సెంటరులో ఆంధ్రపత్రిక వ్యవస్థాపకులు దేశోద్ధారక శ్రీ॥ శ్రీ॥ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారి విగ్రహ ప్రతిష్ఠాపన. కార్యక్రమం యీ నెల మూడవవారంలో జరుపుటకు సన్నాహాలు జరుగుచున్నవి. ఈ 24 వ వర్ధంత్యుత్సవ సందర్భంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. (స్వ. వి.)

నల్గొండ రోడ్డుకు నామకరణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 10: నల్గొండ పురపాలక సంఘం శ్రీ టి. వెంకటనారాయణ అధ్యక్షతన సమావేశమై రాంగిరి నుండి బాగాయతు వరకు వున్న పెద్దరోడ్డుకు 'బాగాయతరోడ్డు' అని, పి. డబ్ల్యు డి ఆఫీసునుంచి పెట్రోలు బంకువరకు వున్న రోడ్డుకు 'సుభాష్ రోడ్' అని నామకరణం చేయాలని నిశ్చయించారు.

మార్కెట్ పోర్టునుండి పర్వార్డ్ పాఠశాలరోడ్డుకు 'ఆజాద్ రోడ్' డి ఇ. ఓ కార్యాలయం, పేనిక ట్రయినింగ్ స్కూల్ మధ్య రోడ్డుకు 'పరోజినీ రోడ్' గంజికు 'నెహ్రూరోడ్' అని పేరు పెట్టారు.

జైల్లో ఖయిదీ మరణం

పెద్దాపురంలో సంఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 9. తూర్పు గోదావరిజిల్లా, పెద్దాపురం జైల్లో రెండుజీవితాలశిక్ష అనుభవిస్తున్న యం' బాలయ్య (60) ఏప్రిల్ 7 వ తేదీన ప్రమాదవశాత్తు పడినందున మరణించినట్లు ఇక్కడికి అందిన వర్తమానము ద్వారా తెలుస్తున్నది. కారణాలు తీర్చుకొనుటకు ముందుదాడ్డివైపు పెడుతూ ఆకస్మాత్తుగా పడిపోయినట్లు తెలుస్తుంది

బ్రిటన్‌లో ఆస్తి పన్ను రద్దు

ప్రజామోదకరమైన బడ్జెట్ ప్రతిపాదన

లండన్, ఏప్రిల్ 9. దుకాణాలలో రకరకాల వస్తువుల ధరలతోపాటు, కార్లు, రెఫ్రిజిరేటర్లు, బట్టలు తిరిగే యంత్రాలు, ధరలతూ కూడా తగ్గించే ప్రజామోదకరమైన బడ్జెట్‌ను బ్రిటిష్ ఆర్థికమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ నేడు సమర్పించారు పెట్రోల్‌లు 'ఎ' జాబితాక్రింద విధించబడే ప్రత్యేక ఆస్తిపన్ను రద్దు కావలదని హామీ ఇవ్వడంతో కొనుగోలులో కన్సర్వేటివ్ సభ్యులు సుదీర్ఘ కూర్చుధ్వాలాల గానించారు. అయితే ఇది వచ్చే బడ్జెట్‌లోనే సంభవిస్తుందన్నారు.

వార్షిక బడ్జెట్ ప్రసంగం గావించుతూ ఆదాయపు పన్ను వ్యవస్థలో కూడా కొన్ని మార్పులు సూచించారు బ్రిటిష్ పౌనికుల 'పింటోల'పై పన్ను వుండదని చెప్పారు అయితే తీపి పదార్థాలు, చేలక పానీయాలు, ఐస్‌క్రీంలపై 15 శాతం పన్ను విధించబడగలదన్నారు. కనుక వీటి ధరలు కొంచెం పెరుగుతాయి దీన్నిగురించి లేబరు సభ్యులు వోటు కోరారు ప్రభుత్వానికి 112 వోట్ల మెజారిటీ లభించింది కొండు పట్ల విద్యాపరం పునర్విభజించబడిందని, రిజర్వుల హరింపు అరికిందని మూరకపు రేట్లు తిరిగి స్థిరీకరించుకు సుముఖంగా మారినదని శ్రీ లాయిడ్ వివరించారు బ్రిటిష్ పరిశ్రమలకు మంచి ఎగుమతులు లభించగలవని ఆశించారు

శ్రీ టి. వెంకట్రామయ్య జోషి మృతి

హైదరాబాద్, ఏప్రిల్ 9 కార్పొరేషన్ సభ్యుడు శ్రీ టి. వెంకట్రామయ్య జోషి నిన్న రాత్రి సుందెపోటు ఫలితముగా మరణించారు వారికి అంత్యక్రియలు నేడు జరిగాయి శ్రీ జోషి జమిస్తాన్‌పూర్ జనరల్ నియోజకవర్గము నుండి కార్పొరేషన్ సభ్యులుగా ఎన్నికైనారు. వీరికి భార్య, పిల్లలున్నారు.

శ్రీ త్రిపురేషునిపట్ల ఆదర సూచకముగా కార్పొరేషన్‌లో పనివాలయ విభాగమును, ఎకౌంట్సు ఎగ్జామినర్ విభాగమును మూసివేశారు సమాచారశాఖ మంత్రి శ్రీ పి. వి నరసింహారావు మాజీ మంత్రి శ్రీ బి. వి రాజా, మేయర్ శ్రీ రామామూర్తి నాయుడు, కార్పొరేషన్ కమిషనరు, డిప్యూటీ కమిషనర్, కార్పొరేషన్ సభ్యుల అంత్రక్రియలకు వచ్చిన వారిలో వున్నారు

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ మంత్రివర్గాల నిర్మాణం

స్థిరత్వానికి నిదర్శనం - రాష్ట్రపతి ప్రసాద్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 10:

రాజ్యాంగ నిబంధనల కనుగుణంగా దేశంలో ఎన్నికలు జరగటమూ, ఆతరువాత మంత్రివర్గాల నిర్మాణం అనుకున్నకాలంలో జరిగిపోవటమూ హర్షదాయకమని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ నేడు కేంద్ర మంత్రివర్గ ప్రమాణస్వీకరణానంతరం అలిండియా రేడియోద్వారా ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు.

'ఈ విధంగా జరగటం మన పరిపాలన సుస్థిరత్వానికీ, ప్రగతి దృక్పథానికీ నిదర్శనం. ఇది మనకు గర్వకారణం' అని రాష్ట్రపతి అన్నారు.

'ప్రజాసేవ చేయటమే మంత్రిమండలి సభ్యుల ప్రథమ కర్తవ్యం. మంత్రుల విభాగాలూ శాఖలు ఏవైనా కావచ్చు కాని వారి అంతిమలక్ష్యం ప్రజల శ్రేయో సౌభాగ్య సౌఖ్యాలకొరకు కృషిచేయటం. నేడు ప్రమాణస్వీకారం చేసిన మంత్రులలో చాలామంది అందరూ అనేక సంవత్సరాలు ఏదో ఒక రంగంలో బాధ్యతను వహిస్తూ వచ్చినటువంటివారే ఇందువల్ల ప్రభుత్వం మనం కృషిచేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగగలవు. శీఘ్రంగా అమలు జరుగగలవు' అని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఈ సందేశంలో అన్నారు

కృశ్చేవ్ అభినందనలు

మాస్కో, ఏప్రిల్ 10. భారత ప్రభుత్వ నూతన మంత్రివర్గ నిర్మాణ సందర్భంలో ప్రధాని నెహ్రూను అభినందిస్తూ సోవియట్ రష్యా ప్రధాని శ్రీ నికితాక్రుశ్చేవ్ నేడు ఒకతంతి పంపించారు.

'ప్రస్తుతం మన దేశాలముద్యం ఉన్న స్నేహ సహకారాలు ఇరుమువుకూడా ఇలానే ఉండి పటిష్టం కావగలవు' అనే ఆ కాళాన్ని ఈ తంతి సందేశంలో శ్రీ కృశ్చేవ్ వెల్లడించారు

'ఇందువల్ల మన ఉభయదేశాల ప్రజలకూ శ్రేయస్సు చేకూరటమే కాక, శాంతిసమగ్ర నిరాయుధీకరణ, కలహాలన్నిని సంపూర్ణంగా నివారించటంకోసంజరుగుతున్న పోరాటంలో మేలు జరుగగలదు' అని శ్రీ కృశ్చేవ్ అభిప్రాయపడ్డారు.

పాట్నా, ఏప్రిల్ 8 బడ్జెట్టు చర్చలలో పాలు సేటందుకు తమకు చాలినంత అవకాశం సభాపతి యివ్వలేదనే ఆరోపణలో బీహార్ అసెంబ్లీ స్వతంత్ర [ప్రతిపక్షం] సభ్యులు నేడు సభనుంచి నిష్క్రమించారు.

శ్రీ అనంతశయనం 'మే' రెండవ వారంలో గవర్నర్ పదవీ స్వీకారం

న్యూఢిల్లీ ఏప్రిల్ 9 లోక్ సభ సభాపతి శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ 'మే' నెల రెండవ వారంలో డా జాకీర్ హుస్సేన్ మండి బీహార్ గవర్నర్‌గా పదవీ స్వీకారం చేస్తారు. అంతవరకు వారు పార్లమెంటు సభ్యుడిగానే వుంటారు.

ఉపాధ్యక్షుడిగా ఎన్నికకాబడ్డట్టు భావింపబడుతున్న డా జాకీర్ హుస్సేన్ మే 13 వ వుపాధ్యక్షుడి పదవిని స్వీకరించటానికి కొద్దిరోజులకు ముందుగా మాత్రం గవర్నర్ పదవిని వదిలి పెడ్తారు

ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాదు, ఏప్రిల్ 8: శ్రీ వీరాస్వామి హైదరాబాదు నగరము, జిల్లా రీజియనల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ కార్యదర్శిగనూ డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ గనూ పనిచేస్తారు. శ్రీ పి వెంకటరత్నమును స్టేట్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ అసిస్టెంటు కార్యదర్శిగా మార్చారు.

శ్రీ కె సంజీవరెడ్డిని కలవు అవంతరము మరల రివిన్యూబోర్డు (వాణిజ్యపన్నులు) అసిస్టెంటు కార్యదర్శిగా నియమించారు

విద్యాశాఖ రెండవ కార్యదర్శి శ్రీ కె. వి యల్. గ్విన్నట్ ఏప్రిల్ 9 నేదా విడుదలై నప్పటి నుండి సగము జీతము మీద 6 నెలలు కలవు మంజూరుచేశారు.

శ్రీ కె వెంకటరెడ్డిని కర్నూలు జిల్లాలో ప్రథమశ్రేణి మాజిస్ట్రేటుగా నియమించారు

డిప్యూటీ కలెక్టరు శ్రీ వి. రామచంద్రన్‌ను కలవు అవంతరం శ్రీ ఇ నేదవ్యాస్ స్థానే భద్రాచలం రివిన్యూ డివిజనల్ ఆఫీసరుగా నియమించారు

పెండ్లి కానుక

అవి మరపురాని మెరపులు నాదన్నవి నాదనలతో జీవిత ప్రాంగణంలో అడుగుపెట్టారు. కష్టసుఖాలను కలిసి పంచుకుంటారు. ఆ శుభ సమయంలో వారికిచ్చే పెండ్లి కానుక కానుకగా మాత్రమే కాదు-వారి ఉజ్వల భావి జీవితాన్ని తీర్చిదిద్దాలి ఆ కానుక అది వారి ఆశయాల కొక ఆదర్శంగా నిలవాలి.

చెయ్యిచెయ్యి కలుపుతేనేగాని కాలం గడవదు. అందులో భార్యగా-ఆమె కార్యత ఎంతో! పొదుపు చేయడం ఆమెకు బాగా తెలుసు. ఆ పొదుపు పొమ్ము అవసరం ఎప్పుడో కూడ ఆమెకు తెలుసు. అందువల్లనే మొదటి ప్రేమియం చెల్లించిన జీవిత బీమా పట్టాకంటే ఉత్కృష్టమైన పెండ్లి కానుక మరేముంది వారికి!

పిల్లలపై తలిదండ్రులకు గల ప్రేమాభిమానాలకు ఆ జీవితబీమాయే చిహ్నం! అని మరపురాని మెరపులు.

జీవిత బీమాకు
ప్రతిగా మరొకటిలేదు

EP.SZ LIC 1

భూమితనఖ్యాబాంకి డబ్బు కైంకర్యం

మాజీ కార్యదర్శికి 3 ఏండ్లు కఠినశిక్ష

రాజమండ్రి, ఏప్రిల్ 8 తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా మహాకోర భూ తనఖా బ్యాంకులో లోగడ కార్యదర్శిగా ఉన్న శ్రీ ఎస్ వరదాచారి ద్రవ్యాపహరణ, మోసపు నేరాలక్రింద రాజమండ్రి అసిస్టెంటు సెషన్స్‌జడ్జి కి సంవత్సరాలు కఠిన కారాగారశిక్ష విధించారు నిన్న తీర్పు చెప్పారు రెండవ ముద్దాయి శ్రీ వి రామచంద్రరావును వదలివేశారు

పై రెండు నేరాలక్రింద విధించబడిన 8 ఏండ్ల శిక్షను ముద్దాయి ఒకేసారి అనుభవించాలి ఈ కేసు వివరాలు 'ఆంధ్రపత్రిక' పాఠకులకు విదితమే.

హైదరాబాదు సి ఐ డి ఇన్స్పెక్టరు శ్రీ ఎం సుబ్రహ్మణ్యం యీ కేసును కూటీకి నిర్వహించారు

(స్వ వి)

విశాఖజిల్లాలో మరో 5 విస్తరణ కేంద్రాలు

ప్రభుత్వ మంజూరు

(స్వ కియ విలేఖరి)

విశాఖపట్నం, ఏప్రిల్ 9. ప్రస్తుతము పనిచేసున్న 25 జాతీయ విస్తరణ కేంద్రములకు కొత్త విశాఖపట్నం జిల్లాకు మరో 5 విస్తరణ కేంద్రములను ప్రభుత్వము మంజూరుచేసింది

ముఖ్య ప్రాంతములైన గంగరాజు మాడుగుల, గంపరాయి, అనంతగిరి కుదదను ప్రాంతాలైన భోగాపురం, శృంగవరపు కోటలకు జాతీయవిస్తరణ కేంద్రములు మంజూరు చేయబడినవి

వీటితో జిల్లాలో మూటికి 90 పాక్షిక సమాజవికాస కేంద్ర కార్యక్రమముల పని జరుగుతుంది. ఇక జిల్లా అంతటా సమాజవికాస కార్యక్రమాల విస్తరించుటకు నెల్లిమర్ల, మాడుగుల కొయ్యూరు గ్రామాలలో ప్రభుత్వం విస్తరణ కేంద్రాలను నెలకొల్పాలి



ఘనా హైకమీషనర్‌గా న్యూఢిల్లీకి వచ్చిన మేజర్ ఎన్ కే అంథోని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌కు తమ యోగ్యతాపత్రాలను సమర్పిస్తున్న దృశ్యం

రాజోలిబండ పథకంక్రింద 88 వేలఎకరాలుసాగుకులాయికి

ఆయకట్టు రిజిస్టర్లు ఖరారు: కలెక్టర్ వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 10. రాజోలిబండ మళ్ళింపు పథకం కింద, భూములను సాగుకులాయికీ చేయటంలాంటి స్థానిక పనులు 87,469 ఎకరాలవరకు పూర్తిఅయినట్లు కలెక్టర్ శ్రీ జి. దస్తగిర్ కురేషీ, జిల్లా నీటి వనరుల అభివృద్ధి మండలి సమావేశంలో వెల్లడించారు. ఆయకట్టు అభివృద్ధి పనికూడా బాగా సంతృప్తికరంగానే సాగుతున్నదన్నారు.

ఆయకట్టు రిజిస్టర్లు ఖరారైనాయని ఆయన తెలిపారు.

రాజోలిబండ మళ్ళింపు పథకానికి సంబంధించిన ప్రధాన నీర్మాణాలు మైసూర్ రాష్ట్రంలో ఉన్నాయనీ, మైసూర్ ప్రభుత్వం మూర్తి నెలాఖరు వరకు కాలువను తెరచి ఉంచిందనీ కలెక్టరు తెలియజేశారు

కోయిల్ సాగర్ ప్రాజెక్టుకింద గల భూములను సాగుకు లాయిక్కి చేయటం లాంటి పనులను పరిశీలిస్తూ 12465 ఎకరాలవరకు యీ మొత్తం పని అంతా పూర్తి అయిందనీ, ఆయకట్టు రిజిస్టర్లు కూడా ఖరారు చేయబడ్డాయనీ శ్రీ కురేషీ చెప్పారు మొత్తం 12,465 ఎకరాల్లోను 10,188 ఎకరాలను దీనీ ప్రాజెక్టుకింద అభివృద్ధి పరచటం జరిగింది

రైతులు అర్థికంగా వెనుకబడి వున్నందువల్ల, కాలువలకు ఆలస్యంగా నీటిని వదిలటంవల్ల కిందటి రాబీరుణంలో 8632 ఎకరాలనుమాత్రమే సాగు చేయటానికి వీలైంది రెండవపంట తరుణంలో 6 వేల ఎకరాలవరకు నీరు లభ్యమైంది.

కోయిల్ సాగర్ ప్రాంతంలోని ఆయకట్టు రైతులందరినీ, వారి శేషాద్రి అభ్యంతరాలున్నా, లేక సూచన లేవీ చేయదలచినా ఒక నిర్ణీత గడువులోగా పంపవలసినదిగా కోరుతూ 'బి' ఫారంలో వ్యక్తిగతంగా డిమాండ్ నోటీసులు జారీ చేయవలసిందని నారాయణ్‌పేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసరును అభ్యర్థించానని కూడా శ్రీ కురేషీ తెలియజేశారు. రైతుల అభ్యంతరాలు, సూచనలు అందినతరువాత అధికారులు, అవధికారులతో సంప్రదించి అభివృద్ధిపన్నును ఎంత విధించవలసినదీ నిర్ణయించవలసినదిగా గూడా కోరి ఉన్నామన్నారు

సరళాసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో నీటిపన్ను విధించవలసి ఉంటుందనికూడా కలెక్టరు చెప్పారు

100% పన్నులు వసూలు చేసిన పంచాయతీలు

హైదరాబాదు, ఏప్రిల్ 10 1961-62 సంవత్సరమునకు రావలసిన పన్నులు వసూలైనవి అని ఈక్రింది గ్రామాల పంచాయతీలు నూటికి నూరుపాళ్ళు వసూలు చేసినవని తెలియవచ్చింది

కడపజిల్లా ప్రొద్దుటూరు తాలూకా టంగుటూరు, కొత్తపల్లి, అర్కటవేములు, చిన్నశెట్టిపల్లి, పల్లబసాయపల్లి, పెద్దగురవయోరు, చాపాడు, మదూరు, చిననురువయోరు, ఓబాయపల్లె, ఉప్పరపల్లె, అన్నయోరు, శెట్టివారిపల్లె బద్వేలి తాలూకా—శివపురం గంగవపల్లి, మామిళ్లపల్లి వెంకటరామాపురం రాజంపేట తాలూకా—తుమ్మకొండ కడపతాలూకా—కొప్పర్తి.

కృష్ణాజిల్లా దివి తాలూకా—విశ్వనాథపల్లి. విజయవాడ తాలూకా—కోలవెన్ను. తూర్పు గోదావరిజిల్లా—రంపచోడవరం

విశాఖపట్నంజిల్లా: ఎలమంచిలి తాలూకా—గుడివాడ, తిమ్మాపురం, ఉప్పరపల్లి, పద్మనాభరాజుపేట, కర్రివానిపాలెం, బయ్యవరం, మారిపాలెం; విశాఖపట్నం తాలూకా—గుల్లలపాలెం, కొండయ్యపాలెం; చోడవరం తాలూకా—గుడ్డేపు, కురకలపూడి, పాట్టిదొరపాలెం, గొంప, గుమ్మలపాడు. శృంగవరపుకోట తాలూకా—రెల్లిగవరమ్మపేట.

ఉత్తమ ఆదర్శ పంచాయతీలు

మూరుపేరు, ఏప్రిల్ 10: మునమర్రు పంచాయతీని ఆదర్శ ఉత్తమ పంచాయతీగా నిర్ణయించి పెనుగొండ పంచాయతీ సమితి రు 1000 బహూకరించింది ఈవిషయం తెల్పుతూ విడిసి శ్రీ ఎ వెంకటేశ్వరరావు, కలెక్టరు శ్రీ వై ఎం పర్వార్ ఖాన్‌గారు మునమర్రు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కోట మునీశ్వరరావును అభినందించారు.

పులిచర్ల పంచాయతీ సమితిలోని పాకాల పంచాయతీ అత్యుత్తమపంచాయతీగా తీర్మానింపబడినది

నెల్లూరు జిల్లా ఇరిగేషన్ పథకాలు

ఇంజినీర్లతో మంత్రి శ్రీ ఎ. సి. చర్చ

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

నెల్లూరు, ఏప్రిల్ 10 ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ సి సుబ్బారెడ్డి ప్రధాన ఇంజినీరు, జిల్లా ఇంజినీర్లతో నెల్లూరుజిల్లా ప్రాజక్టులు గూర్చి సమీక్ష చేశారు

శ్రీ సుబ్బారెడ్డి నిన్న 12 గంటలకు ఇక్కడికి వచ్చి గాజులపాలెంలోని స్వగృహంలో దిగారు వారి వెంట ప్రధాన ఇంజినీరు శ్రీ ఎ. ఆర్ వెంకటరామన్, నెల్లూరు సూపరింటెండింగ్ ఇంజినీరు శ్రీ బషీర్ అహమ్మద్, ఇంజినీర్లు శ్రీయుతులు టి ఎస్ ఎస్ సుబ్బారావు, వెంకటేశ్వరరావు, యం.యల్. స్వామి, యం ఎ సయ్యద్, యస్. వి కృష్ణస్వామి చెట్టి వున్నారు

అక్కడనుండి మంత్రి మనుబోలు వెళ్లినప్పుడు స్థానికుల అల్పాహార విందుచేసి కనుపూగు కాలవ కావాలని కోరారు ఈ విషయంలో అవసరమైన సహాయం చేస్తామని మంత్రి చెప్పారు

ఆ తరువాత గూడూరు వెళ్లారు, అక్కడ శ్రీ సి వి కృష్ణారెడ్డిగారు విందువ్వారు. జిల్లాలోని ప్రముఖులు చాలామంది వచ్చారు.

శ్రీశైలం, పోలంపాడు ప్రాజక్టులు త్వరలో అమలు జరుగగలవని ఇక్కడ శ్రీ సుబ్బారెడ్డిగారు తెలియజేశారు

మంత్రిగారు చిత్తూరు వెళ్లారు. మరల సాయంత్రమునకు తిరిగివస్తారు.

థాంట్ ప్రత్యేక ప్రతినిధిగా లిన్నర్ నియామకం

ఐక్యరాజ్య సమితి, ఏప్రిల్ 10: కాంగో వ్యవహారాలపై బెల్జియం ప్రభుత్వంతో సంప్రతింపులు సాగించే నిమిత్తం బ్రస్సెల్స్‌లో సమితి ప్రధాన కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధిగా డాక్టర్ స్టూరీ లిన్నర్‌ను నియమించినట్లు నేడు ప్రకటించారు ఈయన ఈహోదాలో అక్కడ రెండుమాసాలపాటువుంటారు.

మీ అలసట చల్లగా తీర్చుకొనేందుకు

మిక్కిలి ఉక్కపోసేట్లున్నప్పుడు, సూర్యుడు కొలిమి కొలిమండిపోతూంటేప్పుడు, చల్లదనము పొందుటకు, చల్లగా వుండేందుకు తగిన మార్గము మరదీలేదు!—ఆఫ్‌ఘన్ లెవెండర్ పూర్తిగా వాడుటమాత్రమే పరిష్కారమార్గము. ఇది ఉల్లాసమిచ్చును. మీ చర్మమునకు మనోహరమైన కాంతినిచ్చును. మరొక విషయంకూడా మరువకండి! కమల్ సోప్, ఆఫ్‌ఘన్ టాల్కమ్, ఆఫ్‌ఘన్ స్నో ఈ మూడు అందంగా వుండినోరే ప్రతి కన్యవద్ద "తప్పక" వుండితీరినవి.



ఆఫ్‌ఘన్ స్నో
అందమునకు సాధనములు



కావలెను

ఈ దిగువ పేర్కొనబడిన యుద్యోగములకు 25-4-1962 తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు ఫారములో (1) దరఖాస్తుదారుని పేరు, (2) ప్రస్తుతపు చిరునామా, (3) వయస్సు, (4) కులము, (5) అర్హతలు, (6) అనుభవము, (7) ప్రస్తుతపు ఉద్యోగము- జీతములను స్పష్టముగ పేర్కొని, ఎటెస్టుచేయబడిన సర్టిఫికేటు కాపీలను జతపరచి "ది కరస్పాండెంట్, గాంధిగ్రామ్ హైస్కూలు, గాంధి గ్రామ్, విశాఖపట్నం-5", చిరునామాకు పంపుకొనవలెను ఒక దరఖాస్తు కాపీని విశాఖపట్నం విద్యాశాఖాధికారుల (D.E.O) కును పంపవలెను

NB లోగడ అనుభవము కల్గియున్నవో అదనపు అర్హతగ పొందబడును ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటువారి నిబంధనల ప్రకారము జీతము, కరవు భత్యము ఒప్పందమును అభ్యర్థులు యింటర్వ్యూకు పిలవబడినయెడల తమ స్వంతి ఖర్చులతో హాజరు కావలసియుండును పం 1 కు స్థానమునకు తప్ప మిగిలిన స్థానములకు వం 25—35 లకు మధ్య వయస్కులై యుండవలెను.

నెం.	ఉద్యోగము	ఖాళీలు	అర్హతలు
1.	ప్రధానోపాధ్యాయుడు	1	బి.ఎ,బి ఇడి, ఇంగ్లీషులోధనలో అనుభవము హైస్కూలులో కనీసము మూడు సంవత్సరాల పనిచేసియుండవలెను. వయస్సు 35—40 సంవత్సరాల మధ్య ఉండవలెను ఎం ఎ, బి ఇడి, (ఇంగ్లీషు)లకు ప్రాధాన్యత యివ్వబడును
2.	సైన్సు అధ్యాపకులు	1	బి యస్ సి.,బి ఇడి (ఫిజిక్సు మెయిన్, కెమిస్ట్రీ),లెక్కలు అనుబంధ సబ్జెక్టులుగలవారికి ప్రత్యేకత) కనీసం రెండుసంవత్సరాల అనుభవం.
3	రెండవ గ్రేడు తెలుగు పండితులు	2	భాషా ప్రవీణ — పండిట్స్ ట్రైనింగు.
4.	సెకండరీగ్రేడు టీచర్లు	2	యూనివర్సిటీ విద్య సర్టిఫికేటు అర్హత కల్గి నట్లు యస్.యస్.యల్ సి.లో ఉత్తీర్ణత—సెకండరీగ్రేడు ట్రైనింగు సర్టిఫికేటు.
5.	క్రాఫ్టు టీచరు (కుట్టు పని)	1	ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖవారి నిబంధనల ప్రకారము గల అర్హత.
6.	డ్రిల్లు టీచరు	1	—డిటో—
7.	అటెండరు	1	ఎస్ ఎస్ ఎల్ సి వరకు చదివివుండవలెను

గాంధిగ్రామ్, 8-4-62.

(సం) వి. లక్ష్మీనారాయణరావు, కరస్పాండెంటు

కేరళలో పరిశ్రమాభివృద్ధికి తోడ్పడేభారీజలవిద్యుత్ ప్రాజెక్టు

ఖర్చుమొత్తం 25 కోట్లు అమెరికా అప్పుగా ఇస్తుందని రాయబారి గాల్ బ్రెయిత్ వెల్లడి

తిరువనంతపురం, ఏప్రిల్ 11. కేరళలో శబరిగిరి (పంబకట్టు) జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి అంచనావేసిన వ్యయం 25 కోట్ల రూపాయలూ అమెరికా నుంచి అప్పురూపంలో లభించగలవని ఆదేశపు రాయబారి జె. కె గాల్ బ్రెయిత్ నేడిక్కడ వెల్లడించారు.

మనదేశంలోని భారీ జలవిద్యుత్ ప్రాజక్టులలో ఒకటైన ఈ శబరిగిరి ప్రాజెక్టు 36 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయటానికి ఉద్దేశించబడింది. అంటే ఇప్పుడు కేరళలో ఉత్పత్తి అవుతున్న విద్యుచ్ఛక్తికి రెండింతల విద్యుచ్ఛక్తి యీ ప్రాజెక్టువల్ల లభిస్తుందన్నమాట

పంబ, కక్కి నదులు అరేబియా సముద్రంలో కలియటానికి ముందు పశ్చిమ కనుమలలో 2500 అడుగుల ఎత్తునుంచి కిందికి పడతాయి ఆ ప్రదేశాలలో పంబానదిపై ఒక డామూ, కక్కి రెండు డాములూ కడతారు పంబా నీటిని రెండుమైళ్లు పొడవు సొరంగం ద్వారా కక్కినదిపై నిర్మించే ప్రధాన జలాశయానికి ప్రవహింపజేస్తారు. అక్కడినుంచి మరో మూడుమైళ్ల సొరంగం ద్వారా విద్యుదుత్పత్తి కేంద్రంపద్దకు నీటిని ప్రవహింపజేస్తారు. ఆ కేంద్రంలో 60 వేల కి.వా. విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే 6 ఉత్పత్తి యంత్రాలను నెలకొల్పుతారు

అమెరికానుంచి లభించే 25 కోట్ల రూపాయలలో 8 కోట్ల చిల్లర అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి నిధినుంచి నిజానికి ద్రవ్యరూపంలో వస్తుంది మిగతా 17 కోట్ల చిల్లర పి.ఎల్. 480 ద్వారా మనదేశానికి పరస్పరా అయే వ్యవసాయ వస్తువుల క్రయంతాలూకు ధనంనుంచి ఇవ్వబడుతుంది.

ఈ ప్రాజెక్టువల్ల లభించే విద్యుచ్ఛక్తి కేరళలో పారిశ్రామికవృద్ధికి విశేషంగా తోడ్పడగలదు.

ఝులక్ బట్టలను మెరిసే తెల్లగా అధికకాంతిగా పుటుకుతుంది

Godrej గోద్రెజ్ ఉత్పత్తి

2A2/2-62-TEL

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor. Sambhu Prasad. Phone. Madras 22244 & 21747 Hyderabad 570